


ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక




సంపుటి: 4 సంచిక: 316, పేజీలు - 08
శనివారం, ఏప్రిల్ 5, 2025 వెల: 5 రూ/.
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

# మంత్రివర్గ విస్తరణకు రెడ్ సిగ్నల్ వేసిందెవరు.?

### - విస్తరణకు అడ్డంకులేంటంటే.?



**హైదరాబాద్** తెలంగాణ మంత్రి వర్గ విస్తరణ ఈ నెల 3వ తేదీన జర్నుతుందని అందరూ భావించారు. ఢిల్లీకి పార్టీ నేతలను పిలపించి హైకమాండ్ నేతలు చర్చించడంతో ఇక మంత్రివర్గ విస్తరణ జరుగుతుందని అందరూ అనుకున్నారు. మొత్తం ఖాళీగా ఉన్న ఆరు పోస్టుల్లో నాలుగింటిని ఈ దఫా భర్తీ చేస్తారని కూడా ప్రచారం జరిగింది. కానీ తెలంగాణ మంత్రి వర్గ విస్తరణ మాత్రం జరగలేదు. కారణం మాత్రం అనేక మంది అనేకరకాలుగా చెబుతున్నారు. మంత్రి పదవుల కోసం ఎక్కువ మంది పోటీ పడుతుండటం, మంత్రి వర్గ విస్తరణలో పదవులు దక్కకుంటే అసంతృప్తులు పెరిగే అవకాశముందని భావించి వెనక్కు తగ్గిందని అంటున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల వరకూ ఇక మంత్రి వర్గ విస్తరణ జరిగే అవకాశాలు కనిపించడం లేదని పలువురు చెబుతున్నారు.

### నమ్ముకున్న వాళ్లకు కాకుండా..

పార్టీని నమ్ముకుని ఏళ్లుగా జెండాను పట్టుకున్న నేతలకు కాకుండా పార్టీలు మారి వచ్చిన నేతలకు మంత్రి పదవులు ఇస్తారని ప్రచారం జరుగుతుండటంతో అధినాయకత్వానికి లేఖలు మీద లేఖలు రాస్తున్నారు. జిల్లాల వారీగా, సామాజికవర్గాల వారీగా ప్రాధాన్యత కల్పించాలని లేఖలు రాస్తున్నారు. చివరకు సీనియర్ నేత జానారెడ్డి సయితం హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల నేతలకు మంత్రివర్గ విస్తరణలో ప్రాధాన్యత ఇవ్వాలని లేఖ రాయడంతో ఒకింత ఇబ్బందికరంగా మారిందన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. దీంతో పాటు ఎస్టీ సామాజికవర్గం, మాదిగ సామాజికవర్గం నేతలు కూడా తమకు మంత్రివర్గంలో స్థానం కల్పించాలని కోరుతూ లేఖలు రాశారు.

### వారికే మంత్రి పదవులు ఇస్తే..

మరొక వైపు తనకు మంత్రి పదవి ఇవ్వాల్సిందేనని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గట్టిగా పట్టుబడుతున్నారు. అయితే రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి

2లో..

### వక్ఫ్ బిల్లుపై సుప్రీంను ఆశ్రయించిన

# కాంగ్రెస్, మజ్లిస్

- సుప్రీంకోర్టును ఆశ్రయించిన కాంగ్రెస్ ఎంపీ, మజ్లిస్ అధినేత అసదుద్దీన్
- ఈ బిల్లు వక్ఫ్ ఆస్తులు, వాటి నిర్వహణపై ఏకపక్షంగా ఉందన్న ఎంపీలు
- ముస్లిం సమాజానికి చెందిన మతపరమైన స్వయంప్రతిపత్తిని దెబ్బతీస్తుందని పేర్కొన్న ఎంపీలు



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** పార్లమెంట్ ఉభయ సభల్లో వక్ఫ్ సవరణ బిల్లు 2025 ఆమోదం పొందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆ బిల్లును వ్యతిరేకించిన కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలు ఇప్పుడు సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. వక్ఫ్ సవరణ బిల్లు 2025పై కాంగ్రెస్, ఎంఐఎం సుప్రీంకోర్టులో సవాల్ చేశాయి. కాంగ్రెస్ ఎంపీ మహ్మద్ జావేద్, ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ బిల్లు

2లో..

### ఒత్తిడి లేని నైపుణ్యాలతో

# కూడిన విద్య అవసరం

### - విద్యా కమిషన్ సమీక్షలో సీఎం కీలక వ్యాఖ్యలు

- ఉత్తమ విద్యా వ్యవస్థ కోసం పాలసీ తయారు చేయాలని విద్యాశాఖ అధికారులకు ఆదేశం
- క్షేత్రస్థాయి పరిస్థితులకు అనుగుణంగా ఆచరణ సాధ్యమయ్యేలా పాలసీ ఉండాలన్న సీఎం
- జీవన ప్రమాణాలు పెంచే విధంగా విద్యా విధానం ఉండాలని అధికారులకు సూచన



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** నైపుణ్యాలు పెంపొందించే మెరుగైన విద్యా వ్యవస్థ రూపకల్పనకు సమగ్ర విధాన పత్రం రూపొందించాలని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విద్యా కమిషన్‌ను ఆదేశించారు. ఉత్తమ విద్యా వ్యవస్థ ఏర్పాటుకు ఎంత వ్యయమైనా వెనుకాడబోమని సీఎం తెలిపారు. క్షేత్ర స్థాయి పరిస్థితులకు అద్దం పట్టేలా విధానపత్రం ఉండాలని సీఎం సూచించారు. ఆచరణకు దూరంగా ఉండకుండా

2లో..

### ప్రభుత్వ ఉద్యోగాలు పొందలేని వారికి ఉపాధి కార్యక్రమం

- ఉద్యోగాలు వస్తాయనే యువత ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాటం చేసిందని వ్యాఖ్య
- కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 53 వేల మందికి నియామక పత్రాలు అందించామన్న భట్టి విక్రమార్క
- రాజీవ్ యువ వికాసం ద్వారా యువతకు ఉపాధి కల్పిస్తామన్న ఉప ముఖ్యమంత్రి



2లో..

# ఏపీలో మరో నామినేటెడ్ పోస్టుల పందేరం

### - 38 ఏఎంసీ ఛైర్మన్ల ప్రకటన

**అమరావతి (ప్రశ్న న్యూస్)** తెలుగుదేశం పార్టీ నామినేటెడ్ పోస్టుల మరో జాబితాను ప్రకటించింది. మొత్తం 38 మార్కెట్ యార్డ్ ఛైర్మన్ పోస్టులను భర్తీ చేశారు. అలాగే వాటికి పాలక మండళ్లకూ పదవులు ఇచ్చారు. ఈ జాబితాలో బీజేపీకి ఒక్క చోట అవకాశం కల్పించారు. జనసేన పార్టీకి చెందిన వారికి ఆరుగురికి అవకాశం ఇచ్చారు.

### వరుసగా పదవుల్ని భర్తీ చేస్తున్న ప్రభుత్వ పెద్దలు

కొద్ది రోజులకిందటే 47 ఏఎంసీ ఛైర్మెన్ల పదవులను భర్తీచేసింది. ఇందులో 37 టిడిపి, 8 జనసేన, 2 బీజేపీ నాయకులకు దక్కాయి. ప్వటికే 62 కార్పొరేషన్ పోస్టులు భర్తీ అయ్యాయి. వీటిని టీడీపీ 49, జనసేన 10, బీజేపీ 3 చొప్పున పంచుకున్నారు. 214 మార్కెట్ కమిటీలు, 1100 ట్రస్ట్ బోర్డ్సులో నామినేటెడ్ పదవులు ఉన్నాయి. అంటే 1314 పోస్టులు ఉన్నాయి. వీటికోసం ఏకంగా 60 వేల అప్లికేషన్లు వచ్చాయి. తొలి విడతగా 47 ఏఎంసీ ఛైర్మెన్ల పదవుల్నిప్రకటించారు. పార్టీ కోసం కష్టపడిన వారికే అవకాశాలు కల్పిస్తామని టీడీపీ హైకమాండ్ ఇప్పటికే ప్రకటించారు.

2లో..




### నేపాల్‌లో స్వల్ప భూకంపం

2లో..



### జగన్ను కేసులు

# చుట్టుముడుతున్నాయా.?

### - అసలు మాజీ సీఎంకు ఈ గోలేంటి?



**అమరావతి (ప్రశ్న న్యూస్)** వైసీపీ అధినేత వైఎస్ జగన్ కు గతంలో జరిగిన హత్య కేసులు మెడకు చుట్టుకునేలా ఉన్నాయి. ఒకవైపు పరిటాల సునీత తన భర్త పరిటాల రవి హత్యకు కారణం జగన్ అని ఆరోపించడం సంచలనం కలిగించింది.

రెండు దశాబ్దాల క్రితం జరిగిన హత్య కేసులో జగన్ ప్రమేయం ఉందని ఆమె చెబుతూ హంతకులకు జగన్ ప్రోద్బలం ఉందని పరిటాల సునీత తెలిపారు. జగన్ సహకారంతోనే తన భర్త పరిటాల రవి హత్య జరిగిందన్న ఆరోపణలతో ఫ్యాన్ పార్టీ కొంత ఉక్కపోతకు గురయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. పరిటాల రవి 2005లో హత్యకు గురయితే దాదాపు రెండు దశాబ్దాల తర్వాత అంటే 2025 లో పరిటాల సునీత జగన్ ప్రమేయం ఉందని ఆరోపించడం ఏంటని వైసీపీ నేతలు ప్రశ్నిస్తున్నారు.

2లో..

### 'గ్రూప్-1' నియామకాలకు లైన్ క్లియర్

### - జీవో 29పై దాఖలైన పిటిషన్ కొట్టివేత



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో గ్రూప్-1 నియామకాలకు సంబంధించిన అడ్డంకి తొలగిపోయింది. ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెం.29 చెల్లుబాటుపై దాఖలైన పిటిషన్‌ను ఈ మేరకు సుప్రీంకోర్టు కొట్టివేసింది. జీవో 29 చెల్లుబాటును సవాల్ చేస్తూ గ్రూప్-1 అభ్యర్థులు సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. దీనిపై తాజాగా విచారణ చేపట్టిన న్యాయస్థానం పిటిషన్‌ను కొట్టివేసింది. దివ్యాంగుల రిజర్వేషన్లకు సంబంధించి 2022లో జారీ చేసిన జీవో 55కు సవరణ తీసుకొస్తూ ఫిబ్రవరి 8న తెలంగాణ ప్రభుత్వం జీవో 29ని జారీ చేసింది. దీనిని రద్దు చేయాలని కోరుతూ గ్రూప్-1 అభ్యర్థులు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తాజాగా పిటిషన్ కొట్టివేతతో గ్రూప్-1 నియామకాలకు

2లో..

### ఏపీ ప్రాజెక్టులపై సుప్రీంకోర్టుకు వెళతాం

2లో..



### సీఎం బుద్ధిహీనంగా కంచ గచ్చిబౌలి

# అడవిని ధ్వంసం చేస్తున్నారు

- విలువైన వృక్ష, జంతుజాలం నష్టపోయిందని ఆవేదన
- వన్యప్రాణుల దారుణ హత్యపై సుప్రీంకోర్టు దృష్టి సారించాలని విజ్ఞప్తి
- ఈ రక్తపు మరకలు రాహుల్ గాంధీ చేతికి అంటాయని వ్యాఖ్య



**హైదరాబాద్** (ప్రశ్న న్యూస్) కంచ గచ్చిబౌలిలోని చిట్టడవిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యంత నిర్దయగా ధ్వంసం చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. దీనివల్ల విలువైన వృక్ష, జంతుజాలం నష్టపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. హెచ్‌సీయూ అడవులను ధ్వంసం చేయడంతో ఓ జింక ప్రాణాలు కోల్పోయిందని, ఆ రక్తపు మరకలు కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ చేతికి అంటాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వన్యప్రాణుల ఈ దారుణ హత్యపై సుప్రీంకోర్టు దృష్టి సారించాలని తాను కోరుతున్నానని ఆయన అన్నారు. కంచ గచ్చిబౌలిలో 100 ఎకరాల్లో చెట్లను నరికివేయడంతో హెచ్‌సీయూ సౌత్ క్యాంపస్ హాస్టల్ వైపు ఒక జింక వచ్చిందని తెలిపారు. జింకను చూడగానే కుక్కలు మొరుగుతూ దానిపై విచక్షణారహితంగా దాడి చేశాయని

2లో..

### ఇక జగన్ నాకు

# డోంట్ కేర్

- సరస్వతి పవర్ షేర్ల ఎంవోయూపై జగన్ సంతకాలు చేశారన్న షర్మిల
- సరస్వతి పవర్ షేర్లను విజయమ్మకు గిఫ్ట్ డీడ్ గా ఇచ్చాడని వెల్లడి
- తనకు ఒక్క ఆస్తి కూడా ఇవ్వలేదన్న షర్మిల




**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీలో గత ఎన్నికల ముందు నుంచే అన్న వైఎస్ జగన్ తో విభేదిస్తూ వచ్చిన వైఎస్ షర్మిల శుక్రవారం తమ వివాదాలపై ఫుల్ క్లారిటీ

2లో..

### పది నెలల్లోనే ఇళ్ల పట్టాల హామీని నిలబెట్టుకున్నా



2లో..

### మీరు కాదు మీ అయ్యలు వచ్చినా

# ఆపలేరు

### - సొంత పార్టీ నేతలపై రాజాసింగ్ ఫైర్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ బీజేపీలో మరోసారి అసంతృప్తి సెగలు రాజుకుంటున్నాయి. హైదరాబాద్‌లో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థిగా గౌతమ్ రావును పార్టీ అధిష్ఠానం ప్రకటించిన నేపథ్యంలో గోషామహల్ బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పార్టీలో పాత సామాను ఎక్కువైపోయిందని వాళ్లను పంపించేయాలంటూ ఇటీవలే సంచలన వ్యాఖ్యలు చేసిన రాజాసింగ్ మరోసారి బహిరంగంగానే కీలక ఆరోపణలు గుప్పించారు. పార్టీలోని నిజమైన కార్యకర్తలకు అన్యాయం జరుగుతోందంటూ సొంత పార్టీపైనే సంచలన ఆరోపణలు చేశారు. పార్టీలో మేకప్ మేన్, ఆఫీస్ టేబుల్ క్లీనింగ్ చేసే వాళ్లకే

2లో..

## మంత్రివర్గ విస్తరణకు రెడ్ సిగ్నల్ వేసిందెవరు.?

ఇస్తే నల్లగొండ జిల్లాకు అత్యధిక పదవులు ఇచ్చినట్లవుతుందని, ఒకే కుటుంబంలో ఇద్దరికి మంత్రిపదవులు ఇవ్వడం ఏంటన్న ప్రశ్న ఎదురవుతుంది. మరొకవైపు పార్టీలు మారి వచ్చిన వారికి మంత్రి పదవులు ఇస్తే తప్పుడు సంకేతాలు పంపినట్లవుతుందని అంటున్నారు. జీవన్ రెడ్డి, అద్దంకి దయాకర్ లాంటి వాళ్లను కాదని, ధనబలం ఉన్నగడ్డం వివేక్, కోమటిరెడ్డి రాజగోపాల్ కు మంత్రి పదవులు ఇస్తారని జరుగుతున్న ప్రచారంపై కూడా క్యాడర్ ఆగ్రహం వ్యక్తం చేస్తుందన్న భావనలో హైకమాండ్ నేతలు ఉన్నట్లు కనపడతుంది. అందుకే కొన్నాళ్లు మంత్రి వర్గ విస్తరణను వాయిదా వేయాలని నిర్ణయించినట్లు కొందరు చెబుతున్నారు.

## వక్ఫ్ బిల్లుపై సుప్రీంను ఆశ్రయించిన కాంగ్రెస్, మజ్లిస్

రాజ్యాంగ చెల్లుబాటు అంశాన్ని సుప్రీంకోర్టులో అసదుద్దీన్ ఒవైసీ సవాల్ చేశారు. ఈ బిల్లులో నిబంధనలు ముస్లిం సమాజ ప్రాథమిక హక్కులను ఉల్లంఘించేలా ఉన్నాయని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సవరణ బిల్లు వక్ఫ్ ఆస్తులు, వాటి నిర్వహణపై ఏకపక్షంగా ఉందని, ముస్లిం సమాజానికి చెందిన మతపరమైన స్వయం ప్రతిపత్తిని దెబ్బతీస్తుందని కాంగ్రెస్ ఎంపీ జావేద్ తన పిటిషన్‌లో పేర్కొన్నారు. కాగా, పార్లమెంటులో ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ బిల్లుపై రాష్ట్రపతి సంతకం చేస్తే అది చట్టం కానుంది. మరోవైపు, వక్ఫ్ సవరణ బిల్లుకు ఆమోదం లభించిన నేపథ్యంలో దేశంలోని పలు నగరాల్లో ముస్లింలు నిరసనలు చేపట్టారు. కోల్‌కతా, చెన్నై, అహ్మదాబాద్‌లలో శుక్రవారం ప్రార్థనల అనంతరం పెద్ద సంఖ్యలో వీధుల్లోకి వచ్చి ఆందోళనలు చేపట్టారు. తమిళనాడులో సినీనటుడు, తమిళగ వెట్రి కజగం పార్టీ అధ్యక్షుడు విజయ్ రాష్ట్ర వ్యాప్త నిరసనలకు పిలుపునిచ్చారు. దీంతో చెన్నై, కోయంబత్తూరు వంటి నగరాల్లో టీవీకే కార్యకర్తలు ఈ బిల్లుకు వ్యతిరేకంగా ఆందోళన చేపట్టారు. నిరసనలు, ఆందోళనలు జరిగే అవకాశం ఉండటంతో శాంతిభద్రతలకు భంగం వాటిల్లకుండా చూసేందుకు ఢిల్లీ పోలీసులు అప్రమత్తమయ్యారు. పారామిలిటరీ బలగాలతో కలిసి శుక్రవారం జామియానగర్, జామియా మిలియా ఇస్లామియాతోపాటు నగరంలోని పలు సున్నితమైన ప్రాంతాల్లో కవాతు నిర్వహించారు. పలు చోట్ల పరిస్థితిని సమీక్షించేందుకు డ్రోన్లను కూడా రంగంలోకి దించారు. దేశంలోని ఇతర నగరాల్లోని శాంతిభద్రతలపై పోలీసు యంత్రాంగం దృష్టి సారించింది.

## ఒత్తిడి లేని నైపుణ్యాలతో కూడిన విద్య అవసరం

చూసుకోవాలని హితవు పలికారు. ప్రస్తుత విద్యా వ్యవస్థలో లోపాలు.. తీసుకురావల్సిన సంస్కరణలపై ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ఐసీసీసీలో శుక్రవారం సమీక్ష నిర్వహించారు. విద్యా రంగానికి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యత వివరించారు. ఉపాధ్యాయుల నియామకం, అమ్మ ఆదర్శ కమిటీలు, పుస్తకాలు, యూనిఫాంల పంపిణీగురించి తెలిపారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్స్ స్కూళ్లు, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీల నిర్మాణ ప్రాముఖ్యత గుర్తు చేశారు. ప్రాథమిక దశలో అందే విద్యతోనే పునాది బలపడుతుందని వివరించారు. ప్రాథమిక విద్యను బలోపేతం చేస్తే ఉన్నత చదువుల్లో విద్యార్థులు మెరుగ్గా రాణిస్తాను సీఎం అభిప్రాయపడ్డారు. అందుకే అంగన్‌వాడీలు, ప్రాథమిక పాఠశాల స్థాయిలో కీలక మార్పులు తీసుకురావాలని సీఎం తెలిపారు. సమాజంలోని వివిధ సంఘాలు, ప్రముఖులతో చర్చించి మెరుగైన విధాన పత్రం రూపొందించాలని సూచించారు. మనకు ఉన్న వనరులు సద్వినియోగం చేసుకోవాలని, విద్యా వ్యవస్థలో తెలంగాణ అగ్రగామిగా ఉండేందుకు దోహదపడేలా సూచనలు, సలహాలు ఉండాలని సీఎం సూచించారు. వివిధ రాష్ట్రాల్లోని పర్యటనలు, ఆయా రాష్ట్రాలు, ఇతర దేశాల్లో ప్రాథమిక విద్యలో అనుసరిస్తున్న విధానాలను విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళీ పవర్ పాయింట్ ప్రజంటేషన్ సీఎంకు వివరించారు. 1960 దశకం నుంచి ప్రస్తుతం వరకు విద్యా వ్యవస్థలోని తీసుకువచ్చిన పలు సంస్కరణలు క్రమేణా విద్యార్థుల సృజనాత్మక శక్తి, ఆలోచనాధోరణిని ఎలా హరించి వేశాయో ఫౌండేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ ప్రధాన కార్యదర్శి జయప్రకాశ్ నారాయణ వివరించారు. విద్యా వ్యవస్థలో మార్పులకు పరీక్షల విధానం, పాఠశాలల్లో తనిఖీలు, జీవన నైపుణ్యాల పెంపునకు తీసుకోవాల్సిన చర్యలను ఆయన సూచించారు.

## ప్రభుత్వ ఉద్యోగాలు పొందలేని వారికి ఉపాధి కార్యక్రమం

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ప్రభుత్వ ఉద్యోగాలు పొందలేని వారికి ఉపాధి కల్పించే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ పరిధిలోని 112 మంది భూ నిర్వాసితులకు జెన్‌కో ఉద్యోగాలను కల్పించింది. ఈ మేరకు నియామక పత్రాలను భట్టి విక్రమార్క స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రత్యేక తెలంగాణ వస్తే ఉద్యోగాలు వస్తాయని ఆశించి యువత పోరాటం చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం వారి ఆశలను నెరవేరుస్తూ ఇప్పటికే 53 వేల మందికి నియామక పత్రాలను అందజేసిందని తెలిపారు. ప్రాజెక్టులలో భూమిని కోల్పోయిన వారికి ఉద్యోగాలు ఇస్తామని గత ప్రభుత్వ నేతలు చెప్పారని, కానీ భూనిర్వాసితులు వృద్ధులైపోయినా ఉద్యోగాలు రాలేదని ఆయన విమర్శించారు. ప్రస్తుతం తమ ప్రభుత్వం వెంటనే ఉపాధి అవకాశాలు కల్పిస్తోందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు పొందలేని వారి కోసం రాజీవ్ యువ వికాసం ద్వారా యువతకు ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ పథకం కోసం రూ. 9 వేల కోట్లు కేటాయించినట్లు ఆయన వెల్లడించారు. ప్రపంచ ప్రసిద్ధి పొందిన కంపెనీలు హైదరాబాద్ నగరంలో పెట్టుబడులు పెట్టేలా ఒప్పందాలు కుదర్చుకుంటున్నామని ఆయన అన్నారు. రాజీవ్ గాంధీ సూచన మేరకు నేదురమల్లి జనార్ధన్ రెడ్డి హైటెక్ సిటీకి శంకుస్థాపన చేశారని, నేడు ఐటీ రంగం ఎంతో మందికి ఉపాధి కల్పిస్తోందని ఆయన గుర్తు చేశారు. ప్రభుత్వం ఏర్పాటు చేయబోయే ఫ్యూచర్ సిటీలో మరిన్ని కంపెనీలు ఏర్పాటయ్యేలా కృషి చేస్తామని ఆయన అన్నారు. హైదరాబాద్‌ను విస్తరిస్తే మరిన్ని పెట్టుబడులు వస్తాయని, దాని ద్వారా ఉపాధి కూడా పెరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

## ఏపీలో మరో నామినేటెడ్ పోస్టుల పందేరం

కష్టపడిన వారి గుర్తింపు కోసం ప్రతయేకంగా కసరత్తు చేశారు. ఇంక ఆలయ పాలక మండళ్ల కు పదవులను ప్రకటించాల్సి ఉంది. 21 ప్రధాన దేవాలయాలకు ఛైర్మన్‌లను నియమించాల్సి ఉంది. నామినేటెడ్ పదవుల కోసం 60వేల దరఖాస్తులు వచ్చాయని, వాటిని నిశితంగా పరిశీలిస్తున్నామన్నారు ఇటీవల సీఎం చంద్రబాబు తెలిపారు. మొదటిసారే పదవులు రాలేదని అనుకోవద్దు. రెండేళ్ల పదవీకాలం ముగిశాక మిగిలినవారికి కూడా అవకాశాలు కల్పిస్తామన్నారు. ఇప్పటికే పదవులు తీసుకున్నవారి ప్రతిభను పర్యవేక్షిస్తున్నామన్న బాబు ప్రతిపక్షంలో ఉన్నట్లే ఇప్పుడు హుందాగా వ్యవహరించాలని నేతలకు సూచించారు. సరైన వ్యక్తులను సరైన పదవుల్లో నియమిస్తాని చంద్రబాబు చెప్పారు. ఇప్పుడు కొన్ని పదవులు ప్రకటించినా ఇంకా భర్తీ చేయాల్సిన పదవులు పెద్ద ఎత్తున ఉన్నాయి.

ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీల మధ్య సీట్ల పంపకానికి అనుసరించిన సూత్రాన్నే పోస్టుల భర్తీలోనూ పరిగణనలోకి తీసుకుంటున్నారు. కష్టకాలంలోనూ టీడీపీను అంటిపెట్టుకుని అత్యంత విధేయత, అంకితభావం, చిత్తశుద్ధితో పని చేసిన వారికి ప్రాధాన్యమిచ్చారు. కొందరు అతి సామాన్యులను పదవులతో గౌరవించింది. నామినేటెడ్ పోస్టుల భర్తీలో సామాజిక న్యాయానికి పెద్దపీట వేస్తూనే, యువతకు ప్రాధాన్యమిచ్చినట్లుగా టీడీపీ వర్గాలు చెబుతున్నాయి. క్యాడరే లీడర్ అనే సందేశం ఇస్తూ అంకితభావం ఉన్న వారికి అందలం ఎక్కించింది. సామాన్య కార్యకర్తలు పెద్దపీట వేస్తూ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు అగ్రతాంబూలం ఇచ్చింది. సామాజిక సమతూకంతోపాటుగా యువతకు ప్రాధాన్యం కల్పించామని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు.

## ఇక జగన్ నాకు
# డోంట్ కేర్

ఇచ్చేశారు. జగన్ ను ఇక లెక్క చేసేది లేదంటూ తేల్చిచెప్పేశారు. కుటుంబ వారసత్వంగా వచ్చిన ఆస్తుల విషయంలో జగన్ వ్యవహరిస్తున్న తీరుపై మరోసారి షర్మిల నిప్పులు చెరిగారు. "తల్లిపై కేసు వేసిన కొడుకుగా మేనల్లుడి, మేనకోడలి ఆస్తులు కాజేసిన మేనమామగా జగన్ మిగిలిపోతారంటూ వ్యాఖ్యానించారు. తన బిడ్డలకు కుటుంబ ఆస్తులు ఇస్తున్నట్లుగా జగన్ మోహన్ రెడ్డి స్వయంగా ఎంవోయూలో సంతకం పెట్టారని షర్మిల తెలిపారు. కానీ ఇప్పటివరకూ ఎలాంటి ఆస్తులు తనకు ఇవ్వలేదన్నారు. సరస్వతీ సిమెంట్స్ లో తనకు వాటాగా వచ్చిన వాటాల్ని తన తల్లి విజయమ్మకు గిఫ్ట్ డీడ్ చేశారని, కానీ ఇప్పుడు తల్లి మీదే కేసు వేసి మోసం చేస్తున్నారని షర్మిల ఆరోపించారు. జగన్ తనను ప్రభావితం చేసే స్థాయి దాటిపోయారని షర్మిల తెలిపారు. ఆయన తనకు ఆస్తులు ఇస్తాడా లేదా అన్నది డోంట్ కేర్ అన్నారు. దానిపై ఆలోచించడం లేదన్నారు. ఇప్పటికే సరస్వతీ పవర్ వాటాల విషయంలో తల్లి విజయమ్మకు తాను బదిలీ చేసిన గిఫ్ట్ డీడ్ రద్దు చేయాలంటూ జగన్ హైదరాబాద్ లోని కంపెనీల జాతీయ లా ట్రైబ్యునల్ ను ఆశ్రయించారు. తాను గతంలో చెల్లెలు షర్మిలతో సంబంధాలు బాగున్నప్పుడు బదిలీ చేసిన వాటాల్ని ఇప్పుడు రద్దు చేయాలని ట్రైబ్యునల్ ను కోరారు. కానీ విజయమ్మ మాత్రం అవి తమ కుటుంబ ఆస్తులని, వాటిని కోరే అధికారం జగన్ కు లేదని ట్రైబ్యునల్ కు దాఖలు చేసిన అఫిడవిట్ లో పేర్కొన్నారు. ఈ వివాదం నడుస్తున్న నేపథ్యంలో షర్మిల చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశమవుతున్నాయి. ముఖ్యంగా ఆ కేసు గెలుస్తామన్న ధీమా సడలిపోవడం వల్లే షర్మిల ఇలాంటి వ్యాఖ్యలు చేశారా అన్న చర్చ మొదలైంది. లేకపోతే ట్రైబ్యునల్ తీర్పు రాకముందే షర్మిల ఇలా జగన్ ను డోంట్ కేర్ అంటూ ఎందుకు చెప్పారన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

## జగన్‌కు కేసులు చుట్టుముడుతున్నాయా.?

పరిటాల రవి హత్య జరిగిన సమయంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఆయన ఈ హత్యపై నాడు సీబీఐ విచారణకు కూడా ఆదేశించడానికి సిద్ధమయ్యారని వైసీపీ నేతలు వాదిస్తున్నారు. హత్యపై తర్వాత అనేక ప్రభుత్వాలు మారాయని, వారు విచారణ జరిపినా అసలు నిజం వెలుగు చూసి ఉండేదని చెబుతున్నారు. కానీ రెండు దశాబ్దాల తర్వాత ఇలాంటి ఆరోపణలు చేయడం కేవలం రాజకీయ ప్రేరేపితమైనవని కొట్టిపారేస్తున్నారు. అయితే సునీత చేసిన వ్యాఖ్యలు కొంత జగన్ తోపాటు పార్టీని కూడా ఇబ్బందిపెట్టేవే. ఇప్పటికీ పరిటాలకు వీరాభిమానులున్నారు. ముఖ్యంగా రాయలసీమలో రవి ప్రభావం అనేక నియోజకవర్గాల్లో ప్రభావం చూపే అవకాశముంది.

### వివేకా హత్య కేసులో..

మరోవైపు వైఎస్ వివేకానందరెడ్డి హత్య పై కూడా స్వయంగా సోదరి వైఎస్ షర్మిల ధ్వజమెత్తారు. జగన్ పేరు ప్రస్తావించకపోయినప్పటికీ అవినాష్ రెడ్డిని దోషిగా చూపుతూ ఆమె ఇచ్చిన ప్రకటనలు పార్టీకి ఇబ్బంది కలిగించేలా కనిపిస్తున్నాయి. వైఎస్ వివేకా మర్డర్ జరిగి కూడా ఆరేళు దాటిపోయింది. సీబీఐ విచారణ కూడా చేపట్టింది. అయినా ఇంత వరకూ హత్యకు జరిగిన కారణాలను ఎవరూ గుర్తించలేకపోయారు. ఈ కేసులో కొందరు నిందితులు అరెస్టయినప్పటికీ, అన్నీ వేళ్లూ జగన్ నివాసం వైపు చూపుతున్నాయి. అవినాష్ రెడ్డిని జగన్ రక్షించడం వల్లనే కేసుల నుంచి తప్పించుకోగలిగారని వైఎస్ షర్మిల పరోక్షంగా విమర్శలను ఎక్కుపెట్టడం చర్చనీయాంశమైంది.

### అవినాష్ రెడ్డి కారణంగానే..

అవినాష్ రెడ్డి కారణంగా సునీతకు ఆమె పిల్లల ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందని తెలిపారు. సాక్షులు ఒక్కొక్కరుగా చనిపోవడంతో పాటు దర్యాప్తు అధికారులను కూడా బెదిరించడం అవినాష్ రెడ్డి కే చెల్లుతుందని, అయినా అవినాష్ రెడ్డి బెయిల్ పై బయట తిరుగుతున్నారని వైఎస్ షర్మిల అంటున్నారు. పేరుకు అవినాష్ రెడ్డి పేరును ప్రస్తావించినా పరోక్షంగా జగన్ పేరును పరోక్షంగా ప్రస్తావిస్తూ వివేకా హత్య కేసులో జగన్ ను ప్రజల ముందు దోషిగా పెట్టే ప్రయత్నం షర్మిల చేస్తుందని ఇట్టే అనుకోవాలి. ఇప్పుడు ఈ రెండు హత్య కేసులు జగన్ ను చుట్టుముట్టాయని చెప్పాలి. వేర్వేరు హత్య కేసులయినా జగన్ కు రాజకీయంగా కొంత ఇబ్బందికరమైన వాతావరణం అనే చెప్పాలి.

## సీఎం బుద్ధిహీనంగా కంచ గచ్చిబౌలి
# అడవిని ధ్వంసం చేస్తున్నారు

ఆయన పేర్కొన్నారు. ఈ దాడిలో జింక తీవ్రంగా గాయపడటంతో హెచ్‌సీయూ విద్యార్థులు, సిబ్బంది వెటర్నరీ ఆసుపత్రికి తరలించారని, కానీ అది మృతి చెందిందని ఆయన తెలిపారు. ప్రస్తుతం చాలా జింకలు జనావాసాల్లోకి వస్తున్నాయని, వాటిని పట్టణవాసులు ఆదరించి నీళ్లు అందిస్తున్నారని ఆయన చెప్పారు. మూడు రోజుల్లో 100 ఎకరాల్లో పచ్చని చెట్లను నరికివేయడంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు. పర్యావరణానికి హాని కలిగించే విధంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆయన ఆరోపించారు.

## నేపాల్‌లో స్వల్ప భూకంపం

**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** పొరుగు దేశం నేపాల్‌లో శుక్రవారం భూకంపం సంభవించింది. నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ ప్రకారం నేపాల్‌లో 5.0 తీవ్రతతో భూకంపం వచ్చింది. నేపాల్‌లో సంభవించిన భూకంపం ప్రభావంతో హిమాలయాలను ఆనుకుని ఉన్న రాష్ట్రాలు, ఢిల్లీలోనూ భూ ప్రకంపనలు చోటు చేసుకున్నాయి. శుక్రవారం రాత్రి 7.52 నిమిషాలకు భూకంపం సంభవించింది. భూకంప కేంద్రం 20 కిలోమీటర్ల లోతులో ఉన్నట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ వెల్లడించింది. నేపాల్‌లో సంభవించిన భూకంపంతో మనదేశంలోని ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, ఢిల్లీలో కూడా భూ ప్రకంపనలు చోటు చేసుకున్నాయ. అయితే, ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరిగినట్లు సమాచారం లేదు. మహారాష్ట్రలోని సోలాపూర్ జిల్లాలో 2.6 తీవ్రతతో భూకంపం నమోదైన ఒకరోజు తర్వాత నేపాల్‌లో భూకంపం సంభవించింది. మార్చి 28న మయన్మార్, థాయ్‌లాండ్‌లో భారీ భూకంపాలు సంభవించిన విషయం తెలిసిందే. మయన్మార్‌లో సంభవించిన భారీ భూకంపం కారణంగా 3 వేలకుపైగా ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. 5 వేల మంది వరకు గాయపడ్డారు. మరో 341 మంది ఆచూకీ ఇప్పటికీ లభించలేదు. థాయ్‌లాండ్‌లో భూకంపం కారణంగా 30 మందికిపైగా పౌరులు ప్రాణాలు కోల్పోయారు. పదుల సంఖ్యలో గాయపడ్డారు.

## ఏపీ ప్రాజెక్టులపై సుప్రీంకోర్టుకు వెళతాం

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపడుతున్న నీటి ప్రాజెక్టులపై సుప్రీంకోర్టుకు వెళతామని తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా, ఏకపక్షంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆయన విమర్శించారు. రాయలసీమ ఎత్తిపోతల, బనకచర్ల ప్రాజెక్టుల వల్ల తెలంగాణకు నష్టం వాటిల్లుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేస్తామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వైఖరితో తెలంగాణ రాష్ట్రంలో సాగునీరు, తాగునీటికి ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. సన్నబియ్యం పంపిణీ ఒక చరిత్రాత్మక నిర్ణయమని ఉత్తమ్ కుమార్ రెడ్డి అభివర్ణించారు. ఈ పథకానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని ఆయన అన్నారు. దాదాపు 80 శాతం మంది పేదలు ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారని ఆయన పేర్కొన్నారు. లబ్ధిదారుల ఇళ్లలో ప్రజాప్రతినిధులు భోజనం చేయాలని ఆయన సూచించారు. శ్రీరామ నవమి రోజున భద్రాచలంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక లబ్ధిదారుడి నివాసంలో భోజనం చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. సన్నబియ్యం పంపిణీలో అవకతవకలకు ఏమాత్రం ఆస్కారం ఉండకూడదని ఆయన అధికారులను ఆదేశించారు.

## పది నెలల్లోనే ఇళ్ల పట్టాల హామీని నిలబెట్టుకున్నా

అమరావతి (ప్రశ్న న్యూస్) ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రజా ప్రభుత్వం ఏర్పడిన పది నెలల్లోనే నిలబెట్టుకున్నట్లు మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం మంగళగిరిలో నిర్వహించిన 'మన ఇల్లు- మన లోకేశ్' కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. పేదలకు ఇళ్ల పట్టాలు అందజేసిన అనంతరం స్థానికులను ఉద్దేశించి మాట్లాడారు. తనను అత్యధిక మెజారిటీతో గెలిపించిన మంగళగిరి ప్రజలను గుండెల్లో పెట్టుకుని పనిచేస్తానని లోకేశ్ చెప్పారు. నియోజకవర్గంలో 26 సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని వివరించారు. మంగళగిరి ప్రజల కోసం అహర్నిశలు కృషి చేస్తున్నట్లు లోకేశ్ చెప్పారు. సూపర్ సిక్స్ హామీలతో పాటు మంగళగిరి ప్రజలకు తాను ప్రత్యేకంగా ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చే పనిలో ఉన్నట్లు తెలిపారు.

ఏప్రిల్ 13న వంద పడకల ఆసుపత్రికి శంకుస్థాపన చేసి, వచ్చే ఏడాది సరిగ్గా అదే తేదీన ఆసుపత్రి ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహిస్తామని చెప్పారు. 'ఎన్టీఆర్ సంజీవని' పేరుతో మంగళగిరి, తాడేపల్లిలో క్లినిక్‌లు ఏర్పాటు చేసిన విషయం గుర్తుచేశారు. దుగ్గిరాలలో మొబైల్ క్లినిక్ పెట్టి ఉచిత చికిత్సతో పాటు మందులు అందిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో నీటి సమస్య ఉన్న చోట ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తున్నామని వివరించారు. నిరుపేదలకు తోపుడు బండ్లు, మహిళలకు కుట్టుమిషన్లు అందజేసినట్లు మంత్రి లోకేశ్ పేర్కొన్నారు.

## మీరు కాదు మీ అయ్యలు వచ్చినా ఆపలేరు

అవకాశాలు ఇస్తున్నారంటూ తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డిపై పరోక్షంగా సంచలన ఆరోపణలు చేశారు రాజాసింగ్. బీజేపీలో నిజమైన కార్యకర్తలకు, సీనియర్ నేతలకు అన్యాయం జరుగుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్ని కీలక పోస్టులన్ని ఒక్క పార్లమెంట్ పరిధిలోని నాయకులకే వస్తున్నాయని అక్కస్సు వెళ్లగక్కారు. మిగతా పార్లమెంట్లలో బీజేపీ కార్యకర్తలు, నాయకులు లేరా? అంటూ నిలదీశారు. సీనియర్ నేతలను పక్కకు నెట్టేస్తున్నారని అసహనం వ్యక్తం చేసిన రాజాసింగ్.. తమను గులాంగిరిలా చూడొద్దని హెచ్చరించారు.మరోవైపు తనను అడ్డుకోవడానికే గౌతమ్ రావుకు ఎమ్మెల్సీ టికెట్ ఇచ్చారని రాజాసింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. రాజాసింగ్ మాట్లాడుతూ "హిందువులంతా ఒక్కటిగా రామరాజ్యం రావాలనే లక్ష్యంతో నేను శ్రీరామనవమి శోభాయాత్ర తీయబోతున్నాను. కానీ, నాపై ఎన్నో కేసులు పెట్టారు. అయినా, నేను భయపడేది లేదు. నా శోభాయాత్రను బలహీనపరిచేందుకు గౌతమ్ రావు మరో యాత్ర చేస్తున్నారు. అందుకే ఆయనకు టికెట్ ఇచ్చారు. మీరు కాదు, మీ అయ్యలు కూడా వచ్చినా నా రామభక్తుల్ని ఆపలేరు." అంటూ కీలక వ్యాఖ్యలు చేశారు.రాజాసింగ్ చేసిన ఈ వ్యాఖ్యలు తెలంగాణ బీజేపీలో పెరుగుతున్న అసంతృప్తికి అద్దం పడుతోంది. గత కొంత కాలంగా రాజాసింగ్ సొంత పార్టీ నాయకత్వంపై బహిరంగంగానే తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవలే పార్టీపై సంచలన వ్యాఖ్యలు చేయటం సర్వత్రా చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే. పార్టీలో తనపై వేధింపులు ఎక్కువవుతున్నాయని తట్టుకోలేకపోతున్నాని పొమ్మంటే పార్టీని వదిలేయటానికి తాను సిద్ధమంటూ కీలక వ్యాఖ్యలు చేశారు.మరోవైపు పార్టీలో అవుట్ డేటెడ్ నాయకులు చాలా మంది ఉన్నారని వారికి రిటైర్మెంట్ ఇచ్చేయాలంటూ సంచలన లేఖ రాశారు. అయితే అప్పటి నుంచి రాజాసింగ్ మీద బీజేపీ నాయకత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదు. మరి ఇప్పుడు కూడా బహిరంగంగానే సంచలన ఆరోపణలు చేయటంతో బీజేపీ నాయకత్వం ఎలా స్పందిస్తుందన్నది సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

## 'గ్రూప్-1' నియామకాలకు లైన్ క్లియర్

అడ్డంకి తొలగినట్టైంది. ఇప్పటికే టీజీపీఎస్సీ గ్రూప్-1 జనరల్ ర్యాంకింగ్ జాబితాను విడుదల చేసింది. త్వరలో 1:2 నిష్పత్తిలో సర్టిఫికెట్ల పరిశీలన చేయనుంది. తెలంగాణలో 563 గ్రూప్-1 పోస్టులకు సంబంధించిన జనరల్ ర్యాంకు జాబితాను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ మార్చి 30న విడుదల చేసిన సంగతి తెలిసిందే. గ్రూప్-1 మెయిన్స్‌లో ఏడు పేపర్లకు హాజరైన అభ్యర్థుల ప్రాథమిక మార్కుల జాబితాను మార్చి 10న వారి వ్యక్తిగత లాగిన్‌లలో టీజీపీఎస్సీ పొందుపర్చి, అభ్యర్థుల నుంచి మార్చి 24 వరకు రీకౌంటింగ్ కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించింది. పునఃలెక్కింపు ప్రక్రియ పూర్తయిన నేపథ్యంలో.. పరీక్షకు హాజరైన 21,085 మంది అభ్యర్థుల మార్కులను తాజాగా ప్రకటించింది. అర్హత పరీక్ష ఇంగ్లిష్‌తో పాటు ప్రధాన పరీక్షలైన ఆరు పేపర్ల మార్కులను వెల్లడించింది. జీఆర్ఎల్‌లో మార్కులు, పోస్టుల సంఖ్య, రిజర్వేషన్ల ఆధారంగా 1:2 నిష్పత్తిలో అభ్యర్థులను ధ్రువీకరణ పత్రాల పరిశీలనకు ఎంపిక చేస్తామని కమిషన్ వెల్లడించింది. గ్రూప్-1 మెయిన్ పరీక్షలను గతేడాది అక్టోబరు 21 నుంచి 27 వరకు నిర్వహించారు. ఈ ఫలితాల్లో మహిళలు సత్తాచాటారు. తొలి వంద ర్యాంకుల్లో 41 మంది మహిళలు ఉండటం విశేషం. అందులోనూ టాప్-10లో ఆరుగురు, టాప్-50లో 25 మంది మహిళలు ఉన్నారు. ప్రధాన పరీక్షల్లో (అర్హత పరీక్ష ఇంగ్లిష్ మినహా) 500కి పైగా మార్కులు సాధించిన అభ్యర్థులు 52 మంది ఉన్నారు. టాప్-3 ర్యాంకరుతో పాటు టాప్-100లో ఐదుగురు తెలంగాణ స్థానికేతర అభ్యర్థులు ప్రతిభ చాటారు. గ్రూప్-1 ప్రధాన పరీక్షలకు హాజరైన అభ్యర్థుల్లో ఇంగ్లిష్ మీడియం విద్యార్థులు అధికంగా ఉన్నారు. పరీక్షకు హాజరైన 20,161 మందిలో 12,323 మంది ఆంగ్ల మాధ్యమం.. 7,829 మంది తెలుగు.. 9 మంది ఉర్దూ మాధ్యమ అభ్యర్థులు ఉన్నారు. గ్రూప్-1లో సమాన మార్కులు వచ్చిన అభ్యర్థులు ఎక్కువ మంది ఉన్నారు.

అలాగే కేవలం 0.5 మార్కుల తేడాతో పలువురు జీఆర్ఎల్‌లో కొన్ని ర్యాంకులు వెనుకబడ్డారు. అభ్యర్థుల వ్యక్తిగత మార్కుల మెమోను వెబ్‌సైట్ వ్యక్తిగత లాగిన్‌లలో పొందుపరిచామని, హాల్‌టికెట్, టీజీపీఎస్సీ ఐడీ, పుట్టిన తేదీ, మొబైల్ నంబరు, ఓటీపీ నమోదు చేసి డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించింది. మార్కుల మెమోలు ఏప్రిల్ 5 వరకు వారం రోజుల పాటు, జనరల్ ర్యాంకు జాబితా ఏప్రిల్ 28 వరకు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటాయని కమిషన్ తెలిపింది. హైకోర్టు ఆదేశాలకు లోబడి ప్రధాన పరీక్షలకు హాజరైన అభ్యర్థుల మార్కుల వివరాలను న్యాయస్థానం ఆదేశాల మేరకు ప్రకటించలేదని పేర్కొంది.

## పది నిమిషాల్లో మంటలు అదుపు

**అమరావతి** ఏపీ సచివాలయంలోని 2వ బ్లాక్ లో అగ్నిప్రమాద ఘటనా స్థలాన్ని హోంమంత్రి అనిత పరిశీలించారు. మంత్రి మాట్లాడుతూ ప్రమాదం జరిగిందని తెలిసిన వెంటనే ఫైర్ సిబ్బంది స్పందించారు. ప్రమాదం జరిగిన 10 నిమిషాల్లోనే ఘటనా స్థలంలో మంటలను అదుపులోకి తెచ్చారు. జీఏడీ, సీఆర్డీఏ శాఖలు ప్రమాదానికి షార్ట్ సర్క్యూట్ కారణమని భావిస్తున్నాయి. ప్రమాదానికి కారణాలపై దర్యాప్తు చేస్తున్నామని అన్నారు. ఫోరెన్సిక్ నిపుణులు ఘటనాస్థలాన్ని పరిశీలించి నివేదిక ఇస్తారు. నివేదికను బట్టి తగు చర్యలు తీసుకుంటాం. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరక్కుండా జాగ్రత్తలు తీసుకుంటామని అన్నారు.

## విద్యార్థినీలపై లైంగిన వేధింపులు చేసిన పెంచలయ్య పై ఫోక్సో యాక్ట్ కేసు నమోదు చేయాలి




**.బద్వేలు** బద్వేలు పట్టణంలోని ఏ వి ఆర్ పాఠశాల ఆరోతరగతి విద్యార్థినీల పై అసభ్యకరంగా ప్రవర్తించిన కంప్యూటర్ ఆపరేటర్ పెంచలయ్య పై కేసు నమోదు చేయాలని, అలాగే పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని శుక్రవారం కడప నగరంలోని డిఇఓ ఆఫీసు నందు ఏవో మునీర్ ఖాన్ వినతి పత్రం అందజేసిన ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరబాబు రవి.దఈ సందర్భంగా వారు మాట్లాడుతూబద్వేలు లో వరుసగా విద్యార్థినులపై లైంగిక దాడులు జరుగుతున్న కనీసం యాజమాన్లు వారిపై చర్యలు తీసుకోకుండా ప్రవర్తించడం దారుణం. విద్యార్థులకు మంచి నైపుణ్యం, చదువు చెప్పాల్సినటువంటి వారే నేడు విద్యార్థినిలపై లైంగిక దాడులు చేయడం ఘోరమైన పరిస్థితి బద్వేలు లో కనపడతా ఉంది. ఇలాంటి సంఘటనలు జరిగితే రాబోవు రోజుల్లో విద్యార్థులు చదువుకు దూరం అయ్యే అవకాశాలు ఉన్నాయి. కాబట్టి విద్యార్థులపై లైంగిక దాడి చేసిన పోక్సో యాక్ట్ కేసు నమోదు చేయాలని. అలాగే ఏవిఆర్ పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని. వారన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కడప నగర ఉపాధ్యక్షులు శ్రీనివాసులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు దేవాలయ ధ్వజస్తంభం ముక్కలు

**బద్వేలు** ఒక్కసారిగా గా ఉరుములు,మెరు పులతో కూడిన వర్షము లో పిడుగులు పడటంతో దేవాలయం ధ్వజస్తంభం కూలిపోయింది.కడపజిల్లా బద్వేలు నియోజకవర్గం కలసపాడు మండలం కొండపేట గ్రామంలో రాములవారి దేవస్థానం ధ్వజస్తంభం పై పిడుగు పడింది.దీంతో ధ్వజస్తంభం ముక్క లు ముక్కలుగా విరిగిపోయింది. దీంతోప్రజలు భయాందోళనకు గురయ్యారు.

## కోనుగోలు కేంద్రాలలో
# రైతులకు ఎలాంటి ఇబ్బందులు

- ఎదురవకుండా అన్ని సౌకర్యాలు అందించాలి
- వరిధాన్య కోనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు
- ఎదురవకుండా అన్ని సౌకర్యాలు అందించాలని అధికారులను
- జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి ఆదేశించారు.

**కోహెడ** శుక్రవారం కోహెడ మండలంలోని బస్వాపూర్ గ్రామంలో గల వరిధాన్య కోనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు.ఐకెపి సెంటర్ లలోనే వరిధాన్యం కోనుగోలు అవసరమైన పాడి క్లీనర్లు, విద్యుత్ సౌకర్యం, గన్ని బ్యాగ్ లు టార్పాలిన్ కవర్లు మరియు సంచులు ధాన్యం తో నింపి కుట్టడానికి సూతిల్ దారాలు సెంటర్లో తప్పనిసరిగా ఉంచాలని సెంటర్ ఇన్చార్జిలకు తెలిపారు. తేమశాతం రాగానే వేగంగా లోడ్ చేసేవిధంగా చర్యలు, అకాల వర్షాలు సంభవిస్తే ధాన్యం తడవకుండా టార్పాలిన్ కవర్లు తప్పనిసరిగా ఉంచేలా సెంటర్ ఇంచార్జి లు చూసుకోవాలని వీధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులను హెచ్చరించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సెంటర్లకి వచ్చి ధాన్యాన్ని అమ్ముకునేలా ప్రతి ఒక్క అదికారి పనిచేయ్యాలని ఆదేశించారు.
కలెక్టర్ వెంట డిఆర్డిఎ పిడి జయదేవ్ ఆర్యా, సివిల్ సప్లై డిఎం ప్రవీణ్, సెంటర్ ఇంచార్జిలు తదితరులు పాల్గొన్నారు.

## భారీగా పెరిగిన మద్యం అమ్మకాలు

రాష్ట్రంలో మద్యం అమ్మకాలు పెరిగి, రూ.30 వేలకు కోట్లకు పైగా బిజినెస్ జరిగింది. 2024-25లో సగటున రోజుకు రూ.83.38కోట్ల విలువైన మద్యం తాగేశారు. అయితే ప్రభుత్వం లిక్కర్ ధర తగ్గించడంతో అమ్మకాలు పెరిగినా రాబడి పెద్దగా లేదు. దీంతో గతేడాదితో పోలిస్తే విక్రయాల్లో 9.1 శాతం పెరుగుదల కనిపించినా, విలువ 0.34 శాతం మాత్రమే పెరిగింది. అత్యధికంగా కర్నూలు, అత్యల్పంగా కడప జిల్లాలో అమ్మకాలు జరిగాయి.

# రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా నిరుపేదలకు ఉచితంగా సన్నబియ్యం పంపిణీ చేయడం చారిత్రాత్మకమని

## రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు.





మంథని( ప్రశ్న న్యూస్) కాటారం మండల కేంద్రంలోని బిఎల్ఎం గార్డెన్ లో పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో జరిగిన సన్నబియ్యం ఉచిత పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని కొండపర్తి పద్మకు సన్నబియ్యం అందించి పథకాన్ని ప్రారంభించారు నిరుపేదలకు సన్నబియ్యం పంపిణీ చేయాలని చొరవ తీసుకున్న దేశంలోనే మొదటి రాష్ట్రం మన తెలంగాణ అని తెలిపారు. గొప్ప మానవీయ పథకాన్ని ప్రారంభించి మంత్రులు, కార్పోరేషన్ చైర్మన్లు, జిల్లా కలెక్టర్లు తినే సన్నబియ్యం నిరుపేదలకు అందిస్తున్నందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రం అంతటా ఏప్రిల్ 1 నుండి పిడిఎస్ లో సన్నబియ్యం పంపిణీ ప్రారంభమయ్యిందని తెలిపారు గతంలో వినియోగదారుల ప్రాధాన్యత తక్కువ ఉన్న దొడ్డుబియ్యం పంపిణీ ఫలితంగా పునఃవిక్రయం మరియు మళ్లింపు చర్యలు జరిగేవని దాని వల్ల కోట్లాది రూపాయలు ప్రజాధనం దుర్వినియోగం జరిగిందని తెలిపారు. ప్రజలు ఎక్కువగా సన్నబియ్యం ఇష్టపడుతారని, వినియోగం కూడా ఎక్కువగా ఉంటుంది కాబట్టి సన్నబియ్యం వినియోగాన్ని పెంచడానికి మరియు దొడ్డు బియ్యం రీ సైక్లింగ్ ను అరికట్టడానికి చౌక దుకాణాల ద్వారా సన్నబియ్యం పంపిణీని ప్రభుత్వం ప్రారంభించినట్లు తెలిపారు. 3.10 కోట్ల మంది లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ కోసం రాష్ట్ర ప్రభుత్వంపై అదనపు ఆర్థిక భారం దాదాపు రూ.2858 కోట్లు అవుతుందని అయినా నిరుపేదలకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వంలో రేషన్ డీలర్లు బాగస్వాములని, ప్రభుత్వానికి ఎలాంటి ఇబ్బంది రాకుండా సక్రమంగా పంపిణీ చేయాలని, మీ సమస్యలను సానుకూలంగా పరిష్కారిస్తామని, లబ్ధిదారులకు క్రమం తప్పకుండా సన్న బియ్యం ఇవ్వాలని సూచించారు. నిరుపేదలకు సన్నబియ్యం ఇచ్చేందుకు సన్నరకం ధాన్యానికి 2 వేల కోట్ల రూపాయలు బోనస్ ఇచ్చి రైతులకు అండగా నిలిచామని తెలిపారు. ప్రతి వ్యక్తికి 6 కిలోలు చొప్పున పంపిణీ చేస్తున్నామని నలుగురున్న కుటుంబానికి నెలకు దాదాపు 1400 రూపాయలు ఆదా జరుగుతున్నట్లు తెలిపారు. మంథని నియోజకవర్గంలో 41,045 మంది కార్డుదారులున్నారని ఈ పథకం అమలుతో 1,17,069 మంది లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరనుందని తెలిపారు. నియోజకవర్గంలో ఇల్లు లేని నిరుపేదలకు 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని తెలిపారు. రానున్న 15 రోజుల్లో ఇల్లు లేని నిరుపేదల జాభితా తయారు చేయాలని, అధికారులు అర్హులైన వారికి మంజూరు చేయాలని అన్నారు. నిలువ నీడలేని నిరుపేదలనే ఎంపిక చేయాలని, ఎలాంటి పైరవీలకు తావులేకుండా నిష్పక్షపాతంగా లబ్ధిదారుల ఎంపిక జరగాలని అన్నారు. రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా నిరుద్యోగ యువతీ యువకులు స్వయం ఉపాధి కల్పించనున్నట్లు తెలిపారు. ఈ పథకానికి దరఖాస్తు చేయడానికి ఈ నెల 14 చివరి తేదీ అని తెలిపారు. మంజూరు ఉత్తర్వులు జారీ తదుపరి యూనిట్లు సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకుని ఆదాయ వనరులు సమకూర్చుటకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దెబ్బతిందని అయి నప్పటికి ఇచ్చిన మాట ప్రకారం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారురాష్ట్ర ట్రేడ్ కార్పోరేషన్ ఛైర్మన్ ఐయితా ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ప్రసంగించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, పౌర సరఫరాల అధికారి శ్రీనాద్, పౌర సరఫరాల డిఎం రాములు, మండల ప్రత్యేక అధికారి, డిఆర్డీఓ నరేష్, పరిశ్రమల శాఖ జిఎం సిద్దార్థ, కాటారం డివిజన్ మండలాల తహసీల్దార్లు, ఎంపిడివోలు తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణవేణీ హై స్కూల్లో పట్టభద్రుల దినోత్సవం



మంథని (ప్రశ్న న్యూస్) కృష్ణవేణి హైస్కూల్లో జరిగినటువంటి పట్టభద్రుల దినోత్సవం సాంస్కృతిక క్రీడా కార్యక్రమానికి విచ్చేసిన మాపోషకులకు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు, విద్యార్థికి విద్యార్థులకు ముఖ్యంగా శ్రేయోభిలాషులకు పోలీస్ డిపార్ట్ మెంటికి, మీడియా మిత్రులకు, ధన్యవాదాలు. మంథనిలో గత పదిహేన సంవత్సరాలుగా తల్లిదండ్రుల ఆశలకు, విద్యార్థి స్థాయి ఏదైనా విపుష్ట ఫలితమే మా లక్ష్యంగా మీ ఆశీస్సులతో ముందుకు సాగుతూ, మరెన్నో అద్భుత విజయాలను సాధిస్తామని ఆకాంక్షిస్తూ, ఈ రోజు మన పాఠశాలలో అత్యద్భుతంగా జరిగిన గ్రాడ్యువేషన్డే మరియు స్పోర్ట్స్ డే కార్యక్రమానికి విచ్చేసిన అశేష జనావాహినికి వెండియా మిత్రులకు, పోషకులకు మనస్ఫూర్తిగా మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుకుంటూ ఈ మీ సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉండాలని ఆశిస్తూ, మీ మా క్రిష్ణవేణి పాఠశాల యాజమాన్యం సదా మీ సేవలో..

## సింగరేణి యువ బలగం ఆధ్వర్యంలో నిత్యవసర వస్తువుల పంపిణీ



మంథని ( ప్రశ్న న్యూస్) అర్జీ టు ఏరియాలోని వకీల్ పల్లిలో సీనియర్ అసిస్టెంట్ గడ్డం సతీష్ జయశ్రీ కుమారుడు రేయాన్ష్ జన్మదిన దినోత్సవాన్ని పురస్కరించుకొని కల్వచర్ల గ్రామంలో నివాసం ఉంటున్న ఒక నిరుపేద కుటుంబానికి ఒక నెలకు సరిపడ నిత్యవసర సరుకులు అందజేయడం జరిగింది. అనంతరం మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ సింగరేణి యువ బలగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలు చాలా అభినందనీయం , దాత గడ్డం సతీష్ జయశ్రీ లకు అలాగే పేదవారి కోసం కృషి చేస్తున్న సింగరేణి యువ బలగం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి యువ బలగం సభ్యులు మేకల మారుతి యాదవ్, బుడిగే క్రాంతి,పాశం శ్రీనివాస్, అంబటి చిరంజీవి, సంధి శ్రీనివాస్ రెడ్డి,కొట్టే స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ రిటైర్డ్ కార్మికుల సమస్య పరిష్కరించాలి



మంథని ( ప్రశ్న న్యూస్) మంథని ఆర్టీసీ డిపో గేటు ముందు ఎస్ డబ్ల్యూ ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి డియం కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ మాట్లాడుతూ ఆర్టీసీలో రిటైర్డ్ అయిన కార్మికులు దాదాపు 24వేల మంది ఉన్నారని వీరి సమస్యలను పరిష్కరించడంలో ఆర్టిసి యజమాన్యం రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాం నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు. రిటైర్డ్ అయిన కార్మికులకు హయ్యార్ పెన్షన్ అమలు చేయాలని 2017 ఒప్పందం ప్రకారం ఏరియల్స్ చెల్లించాలని రిటైర్డ్ అయిన కార్మికులకు సూపర్ లగ్జరీ బస్సులో భార్యా,భర్తలకు అవకాశం కల్పించాలని ఇంకా అనేక రకాల సమస్యలు ఉన్నాయని వీటన్నింటిని ఆర్టీసీ యజమాన్యంతో పాటు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలో ఉన్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ఆర్ల సందీప్ ,వేల్పుల సురేష్, ఆర్టీసీ ఎస్ డబ్ల్యుఎస్ మంథని డీపో అధ్యక్షులు పల్లెర్ల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## పల్లె దవాఖానల ఏర్పాటుతో ప్రజల చెంతకే వైద్యం చేరుతోంది

### మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్) శుక్రవారం నిజాంపేట మండలంలో పల్లె దావకానను ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సంబంధిత ప్రజా ప్రతినిధులు వైద్యాధికారులు, సిబ్బందితో కలిసి ప్రారంభించారు. ముందుగా ఆరోగ్య కేంద్రంలో బీపీ మిషన్ తో పరీక్ష చేయించుకునిఅందరికీ ఆదర్శంగా నిలిచారు. ప్రభుత్వ ఆస్పత్రులలో నాణ్యమైన వైద్య సేవలు అందుతాయి అనేదానికి నిదర్శనం అని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ20 లక్షల రూపాయల వ్యయంతో పల్లె ధావకాన నిర్మాణం జరిగినట్లు పేర్కొన్నారు నగరాలకు వెళ్లి కార్పొరేట్ ఆస్పత్రుల్లో వైద్యం కోసం లక్షలు ఖర్చుపెట్టే భారం ప్రజలకు తగ్గుతుందని తెలిపారు. ఉచితంగా వైద్య పరీక్షలు, మందులు పంపిణీ చేస్తారన్నారు. పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హరిప్రియ, సంబంధిత ప్రజా ప్రతినిధులు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి ఆలయ తృతీయ వార్షికోత్సవంలో పాల్గొన్న

### మెదక్ మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) పాపన్నపేట మండల పరిధిలోని కోడుపాక గ్రామంలో శుక్రవారం శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి దేవాలయం తృతీయ వార్షికోత్సవంలో మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి. పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా పద్మ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ పోచమ్మ తల్లి ఆశీస్సులతో గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏడుపాయల దేవస్థానం మాజీ చైర్మన్ బాల గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు సంగప్ప, గురుమూర్తి గౌడ్, లింగ రెడ్డి, కిష్టయ్య, రాజయ్య, నవీన్ గౌడ్, మల్లేశం, మాజీ ఎంపీటీసీ రాములు చారి, నాయకులు కాశినాథ్ రావు, శంకర్, దత్తు, వెంకటేశం, భూషణం, విఠలేశ్వర్, మహేందర్ గౌడ్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## 4వరోజు కొనసాగుతున్న ఆమరణ దీక్ష




మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్) దేశ వ్యాప్తంగా జనగణ తో పాటు కులగణ చెపట్టాలని న్యూఢిల్లీ లోని తెలంగాణ భవన్ వద్ద తెలంగాణ రాష్ట్రంలో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసి పార్లమెంటు పంపడం జరిగిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొన్న జంతర్ మంతర్ వద్ద బీసీల ధర్నా పెట్టి కేంద్ర మీద వదిలి వెళ్ళినారు కానీ అది ఇప్పటివరకు గవర్నర్ నుంచి కేంద్రానికి అందలేదు అన్న సమాచారం ఉంది మేము గత పది రోజులుగా ఢిల్లీలో పలు పార్టీల ప్రతినిధులను ఓబీసీ నాయకులను కలుస్తూ ఏప్రిల్ ఒకటో తేదీన జంతర్ మంతర్ వద్ద సత్యాగ్రహ దీక్షతోపాటు ఆమరణ నిరాహార దీక్ష కూర్చున్న జాతీయ హిందూ బీసీ మహాసభ అధ్యక్షులు భక్తుల సిద్దేశ్వర మరియు రాష్ట్ర అధ్యక్షులు పర్వత సతీష్ కుమార్ పటేల్ ని అరెస్టు చేసి సుమారు ఆరున్నర గంటల సమయాన్ని పోలీస్టేషన్లో ఉంచి రాత్రి 11:30 గంటలకు వదిలి వేయడం జరిగిన విషయం తెలిసింది తర్వాత రోజు నుండి ఆమరణ నిరాహార దీక్ష కొనసాగిస్తున్న భక్తుల సిద్దేశ్వర్ ని తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి ఎంపీలు ఎమ్మెల్సీలు రెండో తారీఖున జరిగిన కాంగ్రెస్ బీసీల ధర్నాకు వచ్చినటువంటి బీసీ నాయకులు సంఘీభావం తెలుపుతూ మేము తెలంగాణ రాష్ట్రానికి వెళ్లిన తర్వాత బీసీ బిల్లు 42 శాతం రిజర్వేషన్ 9వ షెడ్యూల్లో పెట్టాలని సియం పై వత్తిడి చెస్తమూఅనిచెపినారు కార్యక్రమం హిందూ బీసీ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పర్వత సతీష్ కుమార్ పటేల్ సామాజిక విప్లవ నాయకులు ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్ సామాజికవేత్త విప్లవ నాయకులు గడ్డ మోహన్ రెడ్డి అంబేద్కర్ ఆజాద్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొంగర నరహరి రజక రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు సాపర్తి కుమార్ గాడిగే ప్రముఖ ఎలక్ట్రాన్ మీడియా రషీద్ ద్రావిడ ఢిల్లీ ఓబీసీ నాయకులు కమలి ప్రసాద్ , చతుర్భుజి తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన ప్రాంతాలలో తాగునీటి సమస్య తలెత్తరాదు

### ఐటీడిఏ ప్రాజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ



పార్వతీపురం (ప్రశ్న న్యూస్) గిరిజన ప్రాంతాలలో వేసవిలో తాగునీటి సమస్య లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని పార్వతీపురం ఐటీడిఏ ప్రాజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ గ్రామీణ నీటి సరఫరా ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం పీఎం జన్ మన్, గిరి ప్రాంతాల్లో వేసవిలో తాగునీటి సరఫరాపై ఆయా శాఖల అధికారులతో పీఓ సమీక్షించారు. పీఎం జన్ మన్ పథకం కింద మంజూరైన గృహాలను సకాలంలో పూర్తిచేయాలని తెలిపారు. ముఖ్యంగా చివరి దశలో ఉన్న గృహాలపై ప్రత్యేక దృష్టిని సారించాలని అన్నారు. ప్రభుత్వం బీసీ,ఎస్సిలకు రూ.50,000/-లు, ఎస్టీలకు రూ.75,000/-లు, పీవీటీజీలకు రూ.1,00,000/-లు అదనపు ఆర్థిక సహాయాన్ని ప్రకటించిన సంగతిని లబ్ధిదారులకు అవగాహన కల్పించి, త్వరితగతిన నిర్మాణాలు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అలాగే గృహ నిర్మాణాలు జరిగే ప్రదేశాల్లో తాగునీటి సౌకర్యం కల్పించాలని, ఆ దిశగా గ్రామీణ నీటి సరఫరా ఇంజినీరింగ్ అధికారులు చర్యలు చేపట్టాలని పీఓ స్పష్టం చేశారు. వేసవి కావడంతో గిరి ప్రాంతాల్లో ఎక్కడా తాగునీటి సమస్య ఉండరాదని, తాగునీటి పరీక్షలు నిర్వహించాలని, క్రమం తప్పకుండా క్లోరినేషన్ జరగాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ప్రత్యేక ఉప కలెక్టర్, గృహనిర్మాణ సంస్థ పథక సంచాలకులు పి.ధర్మచంద్రారెడ్డి, ఐటీడిఏ ఏపీఓ మురళీధర్,గృహ నిర్మాణ సంస్థ,గ్రామీణ నీటి సరఫరా విభాగం కార్య నిర్వాహక, ఉప కార్యనిర్వాహక,సహాయఇంజినీర్లు, సాంకేతిక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటకున్న మెగా బ్రదర్స్ సేవా సమితి

### - అనాధ మహిళ భౌతిక ఖాయానికి అంత్యక్రియలు



గూడూరు (ప్రశ్న న్యూస్) నిత్యం సమాజ సేవలో ముందుండే గూడూరు మెగా బ్రదర్స్ సేవా సమితి సభ్యులు తమ మానవత్వం చాటుకున్నారు. గూడూరు పట్టణం తిలక్ నగర్ లో నివాసం ఉండే గోవిందు మీరమ్మ(60) అనే ఒంటరి వృద్ధ మహిళ శుక్రవారం తన ఇంటిలో అనారోగ్యంతో మృతి చెంది ఉండడాన్ని స్థానికులు గుర్తించారు. స్థానికుల విజ్ఞప్తి మేరకు ఆమె అంత్యక్రియలకు సహకరించవలసినదిగా మాజీ వార్డు సభ్యుడు ఉడతా శరత్ యాదవ్ మెగా బ్రదర్స్ సేవా సంస్థ వ్యవస్థాపకుడు, జనసేన పార్టీ ఉమ్మడి నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్ దృష్టికి తీసుకెళ్లారు. తక్షణమే స్పందించిన ఆయన సూచనలతో కే. మోహన్ నేతృత్వం లో మెగా బ్రదర్స్ సేవా సమితి బృందం తిలక్ నగర్ కు చేరుకొని సాంప్రదాయ పద్దతిలో అనాధ మహిళ మీరమ్మ భౌతిక ఖాయానికి అంత్యక్రియలు నిర్వహించారు. అనాధలకు అంత్యక్రియలు నిర్వహించడం లో మరోసారి తమ సేవతో మానవత్వం చాటుకున్నారు. స్థానికులు వారికి సహకరించారు. ఈ సందర్భంగా తిలక్ నగర్ శ్రేయోభిలాషులు “సింహపురి” సాయి సురేష్ మాస్టార్, ఉడతా శరత్ యాదవ్ లు మాట్లాడుతూ మెగా బ్రదర్స్ సేవా సమితి వ్యవస్థాపకుడు తీగల చంద్రశేఖర్ బృందానికి కృతజ్ఞతలు తెలియజేసి అభినందించారు. ఈ కార్యక్రమం లో మెగా బ్రదర్స్ సేవా సమితి ప్రతినిధులు మోహన్, ఓంకార్, మధు, రాకేష్, కమలాకర్, తిలక్ నగర్ శ్రేయోభిలాషులు షేక్ గౌస్ భాషా, పానుగంటి శివ, మునీంద్ర,ఏటూరు రమణయ్య,అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నో కష్టాలు పడి వరి పంటను పండిస్తే తూకం వేయని కాంగ్రెస్ ప్రభుత్వం

- ఒకవైపు అనావృష్టి మరోవైపు అతి వృష్టి
- ఎన్నో సవాళ్లను ఎదుర్కొని పంట పండిస్తే
- కొనే నాథుడే కరువాయె



ధర్పల్లి(ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లిలో కొనుగోలు కేంద్రాలను ఇంకా ప్రారంభించలేదని తెలుసుకొని భారతీయ జనతా కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు నూతల శ్రీనివాస్ రెడ్డి వచ్చి రైతులతో మాట్లాడి కొనుగోలు కేంద్రాల ను పరిశీలించడం జరిగింది. గత 15 రోజుల నుంచి తూకాలు జరగకపోవడంతో వడ్ల కుప్పలు ఎక్కడికక్కడే ఉండడం వలన అకాల వర్షాలు రావడంతో మ్యాచర్ వచ్చిన వడ్లు కూడా తడిచిపోవడం జరుగుతా ఉన్నాయని సమయానికి కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న వడ్లని తూకం వేస్తే ఈ పరిస్థితి జరగదని రైతులు తెలపడం జరిగింది. కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకుడు జిల్లా జాయింట్ కలెక్టర్ తో, డి సి ఓ తో మాట్లాడడం జరిగింది. మ్యాచర్ వచ్చిన వడ్ల ను వెంటనే తూకాలు వేసి రైస్ మిల్ కు పంపించే ల చూడాలని అట్లాగే కొనుగోలు కేంద్రాల వద్ద ఎందుకంటే అకాల వర్షాలు ఉన్నాయని వాతావరణ సంస్థ చెప్తా ఉంది కానీ కొనుగోలు కేంద్రాల వద్ద తాటిపత్రిలు లేక రైతుల అనేక ఇబ్బంది పడతా ఉన్నారని జిల్లా జయింట్ కలెక్టర్ కి డీసీఓ కి తెలపడం జరిగింది. ప్రతి కొనుగోలు సెంటర్లో తాటిపాత్రలు లో అందుబాటులో ఉంచాలని తూకం వేయగానే రైతులకు తూకం పట్టికను ఇవ్వాలని అన్ని వడ్లకు బోనస్ 500 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేసినారు ఒక కింటాలుకు 2820 చొప్పున వెంటనే రైతుల అకౌంట్లో వేయాలని నూతుల శ్రీనివాస్ రెడ్డి.జిల్లా అధికారులను కోరడం జరిగింది అట్లాగే మొన్నటి అకాల వర్షం గానీ భూగర్భ జలాలు అడుగంటడంతో వరి పంట ఎండిపోయిన పంటలకు ఎకరానికి 30,000 వెయ్యిల రూపాయలు నష్టపరిహారం కూడా చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ధర్పల్లి మండల అధ్యక్షులు మైపాల్ రైతులు పాల్గొన్నారు.

# వేసవి దాహార్తి తీర్చే లక్ష్యంగా చలివేంద్రాలు:డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ



దర్శి( ప్రశ్న న్యూస్)పట్టణంలో నగర పంచాయతీ ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటుచేసిన చలివేంద్రాలను దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మి మాట్లాడుతూ రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ప్రభుత్వ పరంగా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఆమె తెలిపారు. ముందస్తుగా సాగర్ నీటి ద్వారా జలాశయాలు నింపడం, చెరువులు నింపడం వంటి చర్యలు పూర్తి చేయగలిగామన్నారు. మన నియోజకవర్గంలో కొన్ని గ్రామాలలో బోర్లు కొన్ని అడుగంటి తాగునీటి సమస్యలు ఉన్నాయని, వాటిని కూడా అధిగమించేందుకు ప్రత్యామ్నాయ చర్యలు చేపడుతున్నామన్నారు. అవసరమైతే వాటర్ ట్యాంకులు ద్వారా కూడా నీటిని సరఫరా చేయడం జరుగుతుందన్నారు. ఈ వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటామని ఆమె తెలిపారు. ఇప్పటికీ కలెక్టర్ తో, ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో మున్సిపల్, అధికారులతో రానున్న వేసవి లో తాగునీటి సమస్యను ఎదుర్కొనేందుకు ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరడం జరిగిందన్నారు. ఇందుకు అవసరమైతే ప్రభుత్వ నిధులు కూడా వెచ్చించి తాగునీటి సమస్యను ఎదుర్కోవడం జరుగుతుందన్నారు. దర్శి నియోజకవర్గంలో రానున్న వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలు కూడా అప్రమత్తతతో నీటి వృధా లేకుండా తాగునీటి అవసరాలు తీర్చుకోవాలని కోరారు. తాగునీటి అవసరాల కోసం వినియోగించే నీటిని ఇతర అవసరాలకు వాడొద్దని ఆమె కోరారు. దర్శి పట్టణంలో చలివేంద్రాలు ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు , ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , ఐటీ శాఖ నారా లోకేష్ స్ఫూర్తితో దర్శి ప్రాంతాన్ని అభివృద్ధి ప్రాంతంగా మార్చుకునేందుకు కలిసికట్టుగా పనిచేయాలని ఆమె కోరారు. ఈకార్యక్రమంలో దర్శి నగర పంచాయతీ చైర్మన్ నరపుశెట్టి పిచ్చయ్య, దర్శి మున్సిపల్ కమిషనర్ మహేష్, వార్డు కౌన్సిలర్లు , నియోజకవర్గంలోని వివిధ హోదాలో ఉన్న టిడిపి నాయకులు, మహిళలు, దర్శి పట్టణ నాయకులు దారం సుబ్బారావు, వాసు, మహిళలు మరియు క్లస్టర్ నారపుశెట్టి మధు, సంగా తిరుపతి రావు, యూనిట్ ఇన్చార్జిలు, బూత్ ఇంచార్జీలు కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి ఎల్ ఓసి అందుచేత



కూకట్ పల్లి (ప్రశ్న న్యూస్)నియోజక వర్గం ఫతేనగర్ నగర్ డివిజన్ లో నివాసం ఉంటున్న జి.అరుణ వయస్సు 42 సంవత్సరాలు, చేతి గాయం అవడం వలన నిజాం ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ హాస్పిటల్ లో చేరడం జరిగింది. వైద్యులు చేతికి బైపాస్ సర్జరీ చేయవలసిందిగా సూచించారు.వారి తనయుడు అయినటువంటి మౌనేందర్ గౌడ్ కూకట్పల్లి లోని నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ ని సంప్రదించి ముఖ్యమంత్రి సహాయ నిది కి అప్లై చేయించగా వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఎల్ వో సి రూ .1,00,000 లక్ష రూపాయలు మంజూరు అయినవి. ఎల్ వో సి లెటర్ ను కూకట్పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ చేతుల మీదగా అరుణ తనయుడికి శుక్రవారం రోజున బాలనగర్ పార్టీ కార్యాలయంలో అందించడం జరిగింది .ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి, తూము వేణు, పుష్ప రెడ్డి, లక్ష్మయ్య, దండగుల యాదగిరి, రాఘవేందర్, కుక్కల రమేష్, యుగేందర్ , మధు గౌడ్, మేకల రమేష్, మల్లికార్జున్ యాదవ్, మస్తాన్ రెడ్డి, అయాజ్ , ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మౌనేందర్ గౌడ్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, బండి రమేష్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.

# కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన గొట్టిపాటి లక్ష్మి

## రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

దర్శి ( ప్రశ్న న్యూస్)ముండ్లమూరు మండలం, పసుపుగల్లు గ్రామంలో శుక్రవారం కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రం నందు దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడమే ఈ కొనుగోలు కేంద్రాల లక్ష్యమని, వీటిని రైతులు సక్రమంగా వినియోగించుకోవాలని కోరారు. ఈ కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి అవకతవకలు ఉండకూడదని ఆమె స్పష్టం చేశారు. తూకాల లో మోసాలు, రైతులు పండించిన పంటలకు కొనుగోలు ధరలలో తేడాలు లేకుండా రైతులకు న్యాయం చేయాలని ఆమె స్పష్టం చేశారు. రైతు కొనుగోలు కేంద్రాలను నిర్వహించే నిర్వాహకులు ఎలాంటి అవకతవకలకు పాల్పడకుండా రైతులకు న్యాయం చేయాలని డాక్టర్ లక్ష్మి స్పష్టం చేశారు. రైతుల నుండి ఫిర్యాదులు అందితే, వెంటనే ఆ ఏజెన్సీని రద్దుచేసి మరో ఏజెన్సీకి అప్పగించడం జరుగుతుందని ఆమె హెచ్చరించారు. ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు , ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , ఐటీ శాఖ నారా లోకేష్ , వ్యవసాయ శాఖ అచ్చన్నాయుడు రైతుల అభ్యున్నతికి నిరంతరం పాటు పడుతున్నారు అని అన్నారు. ఈ ఏడాది రైతులకు సాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఇవ్వగలిగామన్నారు. ఎరువులు, పురుగుమందులు సరఫరాల లో కూడా ఎలాంటి ఇబ్బందులు జరగలేదని తెలిపారు. రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించే లక్ష్యంలో భాగంగా కూరగాయలను రైతు బజార్ లలో కూడా అమ్మే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు. రైతుల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందన్నారు. గత ప్రభుత్వం రైతులకు సబ్సిడీపై ఒక్క ట్రాక్టర్, ఒక్క పని పనిముట్టు కూడా సప్లై చేయలేదని ఇచ్చిన సబ్సిడీలు కూడా వారికి అందలేదన్నారు. మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆగ్రోస్ ద్వారా రైతులకు సబ్సిడీపై ట్రాక్టర్ లను అందజేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం రైతుల కోసం, రైతుల అభ్యున్నతి కోసం నిరంతరం పాటు పడుతుందన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో రైతు భరోసా కేంద్రాల పేరుతో ఆ పార్టీ నాయకులు రైతులను దోపిడీ చేశారని, అందుకు భిన్నంగా మన ప్రభుత్వం పనిచేస్తుందని రైతులకు అన్యాయం జరిగితే సహించేది లేదని డాక్టర్ లక్ష్మీ ఈ సందర్భంగా హెచ్చరించారు.

వ్యవసాయ శాఖ అధికారులు, సొసైటీలు, విజిలెన్స్ అధికారులు నిరంతరం రైతుల కోసం రైతుల అభ్యున్నతి కోసం పాటుపడాలని ఆమె ఈ సందర్భంగా కోరారు. ఈకార్యక్రమం లో మండల పార్టీ



అధ్యక్షులు కూరపాటి శ్రీను, మాజీ మండల టిడిపి అధ్యక్షులు సోమేపల్లి శ్రీను,మాజీ ఎంపీపీ మందలపు వెంకట్రామయ్య, దారం సుబ్బారావు, పసుపుగల్లు టిడిపి నాయకులు వరగాని పౌలు, గ్రామపార్టీ అధ్యక్షులు పందుగుల శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర తెలుగుయువత ఆర్గనైజింగ్ సెక్రటరీఇందూరి పిచ్చిరెడ్డి, మాజీ జడ్పీటీసీ కొక్కెర నాగరాజు, లాయర్ రంగా , డిసి అధ్యక్షులు మంచుమాటి శ్రీనివాసరావు, వివిద హోదాల్లో ఉన్న టిడిపి నాయకులు క్లస్టర్లు, యూనిట్ ఇంచార్జీలు, బూత్ ఇంచార్జీలు మరియు కూటమి శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ కార్యాలయాన్ని వార్షిక తనిఖీ చేసిన విశాఖపట్నం డీఐజీ గోపినాథ్ జట్టి



అనకాపల్లి( ప్రశ్న న్యూస్)విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపినాథ్ జట్టి , అనకాపల్లి ఎస్పీ తుహిన్ సిన్హా తో కలిసి జిల్లా పోలీస్ కార్యాలయాన్ని వార్షిక తనిఖీల్లో భాగంగా సందర్శించారు.ఈ తనిఖీల్లో డీఐజీ జిల్లా క్రైమ్ రికార్డ్స్ బ్యూరో బీసీ ఆర్.బి స్పెషల్ బ్రాంచ్ ఎస్ బి , పోలీస్ కంట్రోల్ రూమ్ పి సి ఆర్ , జిల్లా పోలీస్ కార్యాలయం (డిపిఓ) విభాగాల్లోని రికార్డులను సమీక్షించారు. పోలీస్ శాఖ నిర్వహిస్తున్న విధులను సమగ్రంగా పరిశీలించి, పనితీరును మెరుగుపరిచేందుకు అవసరమైన మార్గదర్శకాలు, సూచనలు అందించారు. డీఐజీ పోలీస్ శాఖ మరింత సమర్థవంతంగా పనిచేయడానికి అవసరమైన క్రమశిక్షణ, నూతన విధానాల అమలు వంటి అంశాలపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. జిల్లా పోలీస్ విభాగాలు తమ విధుల్లో మరింత సమర్థత, సమగ్రత పెంపొందించుకునేలా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భనలో ఎస్పీ తుహిన్ సిన్హా , అదనపు ఎస్పీలు దేవ ప్రసాద్, మోహన రావు, కార్యనిర్వాహక అధికారి ఏ.రామ్ కుమార్, ఇన్స్పెక్టర్లు లక్ష్మణమూర్తి, బాల సూర్యారావు, లక్ష్మీ, గఫూర్, రమేష్, రామకృష్ణారావు ఇతర పోలీసు అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా గ్రంథాలయం సంస్థ పర్సన్-ఇంచార్జి గా కలెక్టర్ జిల్లా అదనపు మేజిస్ట్రేట్ రోణంకి గోపాలకృష్ణ



ప్రకాశం (ప్రశ్న న్యూస్) ప్రకాశం జిల్లా గ్రంథాలయం సంస్థ పర్సన్-ఇంచార్జి గా సంయుక్త కలెక్టర్ అదనపు మేజిస్ట్రేట్ గోపాలకృష్ణ, బాధ్యతలను స్వీకరించారు. జిల్లా గ్రంథాలయ సంస్థలకు సంబంధించిన వ్యవహారాలను నిర్వహించడానికి జిల్లాల జాయింట్ కలెక్టర్లను పర్సన్-ఇంచార్జిగా నియమిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. జిల్లా గ్రంథాలయం సంస్థ పర్సన్-ఇంచార్జిగా సంయుక్త కలెక్టర్ జిల్లా అదనపు మేజిస్ట్రేట్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా గ్రంథాలయం సంస్థకు జిల్లాలోని కార్పొరేషన్, మునిసిపాలటిల, గ్రామ పంచాయితీల నుండి రావలసిన గ్రంథాలయ సెస్సు, బకాయిలు వసూలు కొరకు చర్యలు తీసుకొంటామని, గ్రంధాలయ అభివృద్ధికి తమ వంతుకృషిచేస్తానని సంయుక్త కలెక్టర్ జిల్లా అదనపు మేజిస్ట్రేట్ గోపాలకృష్ణ, పేర్కొన్నారు. జిల్లాగ్రంథాలయ సంస్థ పర్సన్-ఇంచార్జి సంయుక్త కలెక్టర్ అదనపు మేజిస్ట్రేట్ గోపాలకృష్ణ గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. గ్రంథాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలియచేశారు.

# కేంద్రియ విద్యాలయాల స్థలాలు త్వరగా అందేలా చర్యలు తీసుకోండి :కలెక్టర్ అరుణ్ బాబు



పల్నాడు (ప్రశ్న న్యూస్ )జిల్లాకు సంబంధించి రొంపిచర్ల ,మాచర్లలో కేంద్రీయ విద్యాలయాలు మంజూరు అయినందున అవసరమైన స్థలాన్ని త్వరితగతిని అందించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అరుణ్ బాబు సంబంధిత అధికారులు ను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్ లో రెవిన్యూ అధికారులు కేంద్రీయ విద్యాలయ సంస్థ ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాచర్లలో అనువైన ప్రదేశాన్ని గుర్తించి తక్షణమే తరగతులు నిర్వహించేలా ఏర్పాటు చేయాలని సంబంధిత రెవెన్యూ అధికారికి సూచించారు. ఈ సందర్భంగా మాచర్ల రెవెన్యూ అధికారి కిరణ్ కుమార్ మాట్లాడుతూ మాచర్ల లోని పిడబ్ల్యుడి కాలనీ, మరియు జిల్లా పరిషత్ బాయ్స్ పాఠశాలలో రూములు కేటాయించడానికి అనువుగా ఉన్నాయని కలెక్టర్ దృష్టికి తీసుకుని వచ్చారు. అదేవిధంగా పిడబ్ల్యుడి కాలనీలో 5 ఎకరాల స్థలాన్ని గుర్తించడం జరిగిందని తెలిపారు. కేంద్రీయ విద్యాలయ అధికారులతో క్షేత్రస్థాయిలో స్థలాన్ని పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా రొంపిచర్లలో మంజూరైన కేంద్రీయ విద్యాలయ ఏర్పాటుకు గుర్తించిన స్థలాన్ని రీ వెరిఫై చేయాలనీ సంబంధిత మండల రెవెన్యూ అధికారికి సూచించారు. ఈ కార్యక్రమంలో గురజాల రెవిన్యూ డివిజన్ అధికారిమురళీ కృష్ణ, నరసరావుపేట రెవిన్యూ డివిజనల్ అధికారి మధులత, రొంపిచర్ల మండల రెవెన్యూ అధికారి నిర్మల ,కేంద్రీయ విద్యా లయాల డిప్యూటీ కమిషనర్ తదితరులు పాల్గొన్నారు.

# పదవతరగతి పరీక్ష మూల్యంకన ప్రక్రియ పరిశీలించిన :జిల్లా కలెక్టర్



నరసరావుపేట (ప్రశ్న న్యూస్ ) పట్టణం లోని స్థానిక కాసు రాఘవమ్మ బ్రహ్మానంద రెడ్డి( రెడ్డి కాలేజ్) కళాశాల ప్రాంగణంలో నిర్వహిస్తున్న పదవ తరగతి పరీక్ష పత్రాల మూల్యాంకన ప్రక్రియను పరిశీలించారు. పరీక్ష పత్రాలను భద్రపరిచిన గదిని పరిశీలించి ఎంత శాతం మూల్యాంకన జరిగింది వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఫస్ట్ ఎయిడ్ ఏర్పాట్లను పరిశీలించి మూల్యాంకన సిబ్బందికి ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా మూల్యాంకన ప్రక్రియను సకాలంలో పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి చంద్రకళ, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారానికి చర్యలుబీ ఎస్పీ వకుల్ జిందల్



విజయనగరం (ప్రశ్న న్యూస్)జిల్లా పోలీసుశాఖలో వివిధ హోదాల్లో పని చేస్తున్న పోలీసు అధికారులు, సిబ్బంది సమస్యల పరిష్కారానికి జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, పోలీసు కార్యాలయంలో పోలీసు వెల్ఫేర్ డే నిర్వహించి, సిబ్బంది నుండి విజ్ఞాపనలు స్వీకరించి, పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా ఎస్పీ వకుల్ జిందల్, మాట్లాడుతూ - పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, పోలీసు సంక్షేమానికి ప్రాధాన్యత కల్పిస్తానన్నారు. పోలీసు వెల్ఫేర్ డే నిర్వహించుటలో భాగంగా పోలీసు సిబ్బంది ఒక్కొక్కరిని ఎస్పీ వకుల్ జిందల్ జిల్లా పోలీసు కార్యాలయంలోని తన చాంబరులోకి పిలిచి, వారి వ్యక్తిగత, వృత్తిపరమైన, శాఖాపరమైన సమస్యలను తెలుసుకొని, వారి నుండి విజ్ఞాపనలు స్వీకరించారు. సిబ్బంది విజ్ఞాపనలు పరిశీలించిన ఎస్పీ, వాటి పరిష్కారానికి సానుకూలంగా స్పందించారు. పోలీసు సిబ్బంది తెలిపిన వ్యక్తిగత, శాఖాపరమైన సమస్యలను జిల్లా ఎస్పీ స్వయంగా పుస్తకంలో నోట్ చేసుకొని, వాటి పూర్వాపరాలు పరిశీలించి, పరిష్కరించేందుకు త్వరితగతిన చర్యలు చేపడతానని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.

# ఎం జి ఎన్ ఆర్ జి ఎస్ కింద రూ.150 కోట్లతో పనులు చేపట్టనున్నాం

- ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసి

భూగర్భ నీటి మట్టం పెంపుకు చర్యలు:జిల్లా కలెక్టర్



చిత్తూరు (ప్రశ్న న్యూస్)జిల్లాలో ఎం జి ఎన్ ఆర్ జి ఎస్ కింద 2025-26 ఆర్థిక సంవత్సరానికి గానూ రూ.150 కోట్లతో మెటీరియల్ కాంపొనెంట్ పనులను చేపట్టనున్నామని, అభివృద్ధి పనుల మంజూరులో శాసన సభ్యులు, శాసన మండలి సభ్యుల సూచనలు, అభ్యర్థనలను పరిగణనలోకి తీసుకుంటామని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరంలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి గానూ ఎం జి ఎన్ ఆర్ ఈ జి ఎస్ కింద చేపట్టనున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాల పై కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ప్రధానంగా ఫారం పాండ్ల నిర్మాణం, సిసి రోడ్ల నిర్మాణం చేపట్టనున్నామని తెలిపారు. 2024-25 ఖరీఫ్ సీజన్ ను అనుసరించి జిల్లాలో 50 శాతం ప్రాంతాలను కరువు ప్రాంతాలుగా గుర్తించడం జరిగిందని, భూగర్భ జల వనరులు జిల్లాలో 50 శాతం మండలాలలో తగ్గడాన్ని గుర్తించామన్నారు.

# ఏనుగుల దాడిలో ఎటువంటి విధ్వంసం జరగలేదు

**జిల్లా అటవీ అధికారి జి.ఏ.పి.ప్రసూన**



పార్వతీపురం (ప్రశ్న న్యూస్)జియ్యమ్మవలస మండలం పెదమేరంగి గ్రామంలో జరిగిన ఏనుగుల దాడిలో ఎటువంటి విధ్వంసం జరగలేదని జిల్లా అటవీ అధికారి జిఏపి. ప్రసూన స్పష్టం చేశారు. మార్చి 26వ తేదీన ఒక ప్రసార మాధ్యమంలో వచ్చిన వార్తను ఆమె ఖండించారు. న్యూస్ ఛానల్ నందు పేర్కొన్న విధంగా ఎటువంటి నష్టం కాలేదన్నారు. ఈ మేరకు కురుపాం ఫారెస్ట్ రేంజ్ అధికారి విచారణ జరిపి వాస్తవ నివేదికను అందించినట్లు పేర్కొన్నారు. మార్చి 26వ తేదీన తెల్లవారు జామున 3:00 గం.లకు పెదమేరంగి గ్రామంలోకి అడవి ఏనుగుల గుంపు ప్రవేశించినట్లు నిర్ధారించబడిందన్నారు. అయితే ఏ షాపులను అవి ధ్వంసం చేయలేదని తెలిపారు. గ్రామంలో నివాసముండే ద్వారపురెడ్డి శ్రీనివాసరావు దుకాణం లోని కూరగాయల స్టాక్‌కు మాత్రమే నష్టం వాటిల్లిందని, అక్కడ మిగిలి పోయిన, చెడిపోయిన కూరగాయలు చెల్లాచెదురుగా ఉన్నట్లుగా కనుగొన బడిందని చెప్పారు. చికెన్ దుకాణ వ్యాపారి వాన సూర్యనారాయణ రావుకు స్వల్ప నష్టం జరిగిందని ఆమె వివరించారు. శాఖాపరంగా చేపట్టిన పంచనామాలో స్థానికులు రాత పూర్వకంగా ఈ విషయాన్ని వెల్లడించినట్లు తెలిపారు. స్వల్ప నష్టం జరిగిన మాట వాస్తవమే కాని, ఛానల్ నందు ప్రసారం చేసినట్లుగా ఎటువంటి విధ్వంసం జరగలేదని తేల్చిచెప్పారు. ఏనుగుల గుంపు నుంచి ఎటువంటి ముప్పు రాకుండా 24/7 క్షేత్ర స్థాయిలో సిబ్బంది పర్యవేక్షిస్తున్నారని, జనావాశాల్లోకి రాకుండా సమీపంలోని వ్యవసాయ క్షేత్రాలకు ఏనుగులను తరలించి, ప్రజలకు భద్రత కల్పిస్తున్నట్లు ఆమె ఈ సందర్భంగా వివరించారు.

# జిల్లాలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టండి

**- అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఎక్కడైనా త్రాగునీటి సమస్య తలెత్తితే సంబంధిత అధికారులపై చర్యలు - కలెక్టర్ తమీమ్ అన్సారియా**



ప్రకాశం (ప్రశ్న న్యూస్) కలెక్టరేట్లోని సమావేశపు హాలులో వేసవిలో త్రాగునీటి సరఫరా పై వడగాల్పుల పై తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్త చర్యలపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ తమీమ్ అన్సారియా సమీక్షించి దిశానిర్దేశం చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ వేసవిలో జిల్లాలో ఎక్కడా త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అందుకనుగుణంగా మున్సిపల్ అధికారులు, ఆర్డబ్ల్యూఎస్ తదితర శాఖల అధికారులు వేసవిలో త్రాగునీటి సరఫరాపై కార్యాచరణ ప్రణాళిక రూపొందించి పటిష్టంగా అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. రానున్న వేసవిలో జిల్లాలో అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఎక్కడైనా త్రాగునీటి సమస్య తలెత్తితే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటానని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. జిల్లాలో ఎక్కడా త్రాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని, సమస్యాత్మక గ్రామాలను ముందుగానే గుర్తించి, సంబంధిత శాఖల అధికారులందరూ సమన్వయంతో ఆయా గ్రామాలలో త్రాగునీటి సమస్య రాకుండా ముందుగానే చర్యలు తీసుకోవాలన్నారు. మండలస్థాయి అధికారులు త్రాగునీటి సమస్యపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి ఎక్కడా త్రాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని అన్ని గ్రామాలలోని త్రాగునీటి వనరులను పూర్తిస్థాయిలో నింపుకోవాలని, బోర్ వెల్స్ పూర్తిస్థాయిలో పనిచేసేలా చూడాలని, అవసరమైన వాటికి మరమ్మత్తులు చేయించాలన్నారు. ప్రజలందరికీ రక్షిత మంచినీరు అందించేందుకు రక్షిత త్రాగునీటి పథకాలలోని ఫిల్టర్ బెడ్స్ కు మరమ్మత్తులు చేయించాలన్నారు. పగటి ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో వడగాల్పులపై ముందస్తుగా తీసుకోవలసిన చర్యలపై జిల్లా కలెక్టర్, అధికారులతో సమీక్షిస్తూ, ఎండ తీవ్రత పెరుగుతున్న తరుణంలో ప్రతి గ్రామ పంచాయతీల్లో, మండల కేంద్రాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పట్టణ ప్రాంతాలలో అధికంగా చలివేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. బస్టాండ్, రైల్వే స్టేషన్లు, ఆటో స్టాండ్లు, పబ్లిక్ ప్రాంతాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. బస్టాప్, పబ్లిక్ ప్రాంతాలలో నీడ ఉండేలా పందిరి వంటివి ఏర్పాటు చేసుకోవాలన్నారు.

ఉపాధి హామీ పథకం పనులు జరిగే ప్రాంతాలలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తాగునీరు, షామ్యానాలు వంటివి ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఉదయం 12 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటలలోగా ఎవరు ఎండకు తిరగరాదన్నారు. అత్యవసర పరిస్థితుల్లో బయటకు వెళ్లాల్సి వస్తే గొడుగులు, క్యాప్ లు వినియోగించాలన్నారు. ఒదులుగా ఉండే కాటన్ దుస్తులే ధరించాలన్నారు. .ఈ సమావేశంలో డిజాస్టర్ మేనేజ్మెంట్ డిపిఎం మాధురి, జిల్లా పరిషత్ సిఈఓ చిరంజీవి, డిపిఓ వెంకట నాయుడు, ఇరిగేషన్ ఎస్ఈ వరలక్ష్మి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ బాల శంకర రావు, డ్వామా పిడి జోసెఫ్ కుమార్, డిఎం అండ్ హెచ్ఓ డా. వెంకటేశ్వర రావు, డిసిహెచ్ఎస్ డా సూరిబాబు, ఐసిడిఎస్ పిడి హేన సుజన, పబ్లిక్ హెల్త్ ఈఈ శ్రీనివాస సంజయ్, గ్రౌండ్ వాటర్ డిడి శ్రీ విద్యా సాగర్, పశు సంవర్ధక శాఖ జేడి డా. బేబి రాణి తదితర అధికారులు పాల్గొన్నారు.

# వేసవి దృష్ట్యా ఆరోగ్య జాగ్రత్తలపై అవగాహన: డాక్టర్ జగన్మోహన్



కొమరాడ,( ప్రశ్న న్యూస్)వేసవి దృష్ట్యా ఆరోగ్యం పరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని వైద్యారోగ్యశాఖ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన చిన మార్కొ%శీ%డపుట్టి గ్రామంలో ఉపాధిహామీ వేతనదారులకు వడదెబ్బ,డీహైడ్రేషన్ లకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించి అవగాహన కల్పించారు. వేసవి రీత్యా ఉష్ణోగ్రతల కారణంగా శరీరం నీరు,లవణాలు కోల్పోతుందని వాటిని ఎప్పటికపుడు భర్తీ చేయాల్సిన ఆవశ్యకత ఉందని లేకపోతే డీహైడ్రేషన్ తద్వారా వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉందని తెలిపారు.నీరు,నిమ్మ రసం,మజ్జిగ,ఓఆర్ఎస్,కొబ్బరి నీళ్లు,ఇంకా ఇంటి వద్ద అందుబాటులో ఉన్న అవసరమైన ద్రావణాలు త్రాగుతూ ఉండాలన్నారు.పనుల నిమిత్తం బయటకు వెళ్లేటప్పుడు నీరు మొదలగు ద్రావణాలు వెంట తీసుకువెళ్లాలన్నారు.వడదెబ్బకు గురైతే తక్షణమే నిర్వర్తించాల్సిన కార్యాచరణ పై,మరియు ఓఆర్ఎస్ ద్రావణం వినియోగించే పద్ధతిపై సృజనాత్మక ప్రదర్శన ద్వారా అవగాహన కల్పించారు.వడదెబ్బకు గురైన వ్యక్తిని దగ్గర్లో నీడ ప్రదేశానికి తీసుకువెళ్లి గాలి తగిలేలా చూసుకోవాలని,తడి గుడ్డతో శరీరాన్ని తుడిచి స్పృహలో ఉన్నప్పుడు నీరు,ఓఆర్ఎస్ త్రాగించాలన్నారు.అపస్మారక స్థితిలో ఉంటే ఆలస్యం చేయక దగ్గర్లో ఆరోగ్య కేంద్రానికి తరలించాలన్నారు.మధ్యాహ్నం,అధిక ఉష్ణోగ్రతలలో శ్రమతో కూడిన పనులు చేయరాదని,ఆహార నియమావళి పాటించాలని సూచించారు.అనంతరం వైద్య సిబ్బందితో కలిసి అక్కడ వారికి ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ ఎం.శిరీష,పిహెచ్ఎన్ విజయకుమారి, డెమో సన్యాసిరావు, ఎపిడెమిక్ ఈవో సత్తిబాబు, ఎన్ఆర్ఈజిఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ బి.సావిత్రి, వైద్య సిబ్బంది అనూష, పార్వతి, రమేష్, ఆశ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గుండుగొలను వద్ద నిలిచిన వంతెన నిర్మాణ పనులను పరిశీలించిన ఎన్.హెచ్.ఏ.ఐ, ఐడబ్ల్యూఏఐ అధికారులు



భీమడోలు (ప్రశ్న న్యూస్)ప్రభుత్వ శాఖల నడుమ కొరవడిన సమన్వయలోపంతో భీమడోలు మండలం గుండుగొలను వద్ద ఏలూరు కాలువపై అసంపూర్తిగా నిలిచిన వంతెన నిర్మాణ పనులు కొలిక్కి తీసుకువచ్చే దిశగా ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ దృష్టి సారించారు. భీమడోలు మండలం గుండుగోలను వైపు వెళ్లే ప్రజలు వ్యతిరేక దిశలో జాతీయ రహదారిపై రాకపోకలు సాగిస్తూ తరచూ ప్రమాదాల బారిన పడుతున్నారు. ఈ నేపథ్యంలో గుండుగొలను వద్ద ఏలూరు కాలవపై వంతెన నిర్మాణానికి నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా రూ.3.40 కోట్లు మంజూరు చేసింది. టెండర్ ప్రక్రియ అనంతరం నిర్మాణ పనుల బాధ్యతలు స్వీకరించిన గుత్తేదారు వంతెన నిర్మాణం ప్రారంభించారు. ఏలూరు కాలవపై అనుమతి తీసుకోకుండా, తమ శాఖ మార్గదర్శకాల మేరకు వంతెన నిర్మాణం చేపట్టనందున తక్షణం పనులు నిలిపివేయాలని ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ అథారిటీ ఆఫ్ ఇండియా ఇటీవల ఆదేశాలు జారీ చేసింది. ఫలితంగా స్లాబ్ దశ వరకు చేరిన వంతెన నిర్మాణ పనులు అసంపూర్తిగా నిలిచాయి. దీంతో ప్రజలు వ్యతిరేక దిశలోనే జాతీయ రహదారి మీదుగా గుండుగొలను వైపు రాకపోకలు సాగిస్తూ ప్రమాదాల బారిన పడుతున్నారు. స్థానిక ప్రజలు, నాయకులు సమస్యను ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ దృష్టికి తీసుకువచ్చారు. తక్షణం స్పందించిన ఆయన ఇటీవల ఏలూరు శాంతినగర్ లోని తన కార్యాలయంలో ఎన్.హెచ్.ఏ.ఐ, ఐడబ్ల్యూఏఐ అధికారులతో చర్చించారు. క్షేత్రస్థాయిలో పర్యటించి వంతెన నిర్మాణ పనులు నిలిచిపోవడం వల్ల అక్కడి ప్రజలు పడుతున్న ఇబ్బందులు తెలుసుకొని సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఎంపీ మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. ఎంపీ మహేష్ కుమార్ ఆదేశాలతో ఎన్.హెచ్.ఎ.ఐ టెక్నికల్ మేనేజర్ సాల్మన్ అన్సోవి, సైట్ ఇంజనీర్ సాయినాథ్, కన్స్ట్రక్టివ్ మేనేజర్ సోమేశ్, ఐడబ్ల్యూఎఐ విజయవాడ డిప్యూటీ డైరెక్టర్ సురేష్ శర్మ, జూనియర్ ఇంజనీర్ ఆర్.లోకేష్, ఎంపీ మహేష్ కుమార్ ఓఎస్డి రాఘవులు, స్థానిక నాయకులు, ప్రజలతో కలిసి గుండుగొలను వెళ్లి ఏలూరు కాలువపై నిలిచిన వంతెన నిర్మాణ పనులను శుక్రవారం పరిశీలించారు. వంతెన అసంపూర్తిగా ఉండటం వల్ల తాము పడుతున్న ఇబ్బందులను స్థానికులు అధికారులకు వివరించారు. ఎంపీ మహేష్ కుమార్ ఆదేశాలతో ఇక్కడికి వచ్చిన తాము సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు బదులిచ్చారు. పార్లమెంట్ సమావేశాల దృష్ట్యా ఢిల్లీలో ఉన్న ఎంపీ మహేష్ కుమార్ అధికారులతో ఫోన్లో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. తాను ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ అథారిటీ ఆఫ్ ఇండియా చైర్మన్ ను స్వయంగా కలిసి వంతెన నిర్మాణానికి అనుమతి కోరుతానని ఫోన్లోనే అక్కడ ప్రజలకు ఎంపీ మహేష్ కుమార్ భరోసా ఇచ్చారు. తాము చెప్పిందే తడువుగా సమస్య పరిష్కారానికి తన వంతు అవిశ్రాంత కృషి చేస్తున్న ఎంపీ మహేష్ కుమార్ కు స్థానిక ప్రజలు, నాయకులు కృతజ్ఞతలు

# ఒంటి పూట బడులు శతశాతం అమలు జరపాల్సిందే

**- ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు సీతారాం**



అనకాపల్లి (ప్రశ్న న్యూస్)రాష్ట్రంలో అత్యధికంగా ఉష్ణోగ్రతలు నమోదౌతున్న దృష్ట్యా అన్ని పాఠశాలల యాజమాన్యాలు శత శాతం ఒంటిపూట బడులు పక్కాగా అమలు జరిగేలా ప్రత్యేక దృష్టి నిలపాలని ఇప్పటికే తమ కమిషన్ చైర్ పర్సన్ కేసలి అప్పారావు నేతృత్వంలో, రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, విద్యాశాఖాధికారులతో పాటు అనకాపల్లి జిల్లా ఉన్నతాధికారులకు స్పష్టమైన ఆదేశాలు తమ కమిషన్ చైర్ పర్సన్ కేసలి అప్పారావు నేతృత్వంలో జారీచేసినట్టు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఏపీ ఎస్సీపిసిఆర్. సభ్యులు గొండు సీతారాం చెప్పారు. ఆయన మాట్లాడుతూ ఇదే అంశంపై ఇటీవల ఆర్ సి నెంబర్ 30027/2/2023-%ూడ×%,పేరుతో రాష్ట్ర విద్యాశాఖ కూడా ఉత్తర్వులు జారీచేసిందని గుర్తు చేశారు, ఇప్పటికీ రాష్ట్రంలో వివిధ పాఠశాలల్లో ఈ ఉత్తర్వులు పాటించకుండా తొమ్మిది,పదో తరగతులకు ప్రత్యేక తరగతులు పేరిట రెండుపూటలు,అలాగే సాయంత్రం నాలుగు గంటలనుండి ఎనిమిదిగంటల వరకు పరోక్షంగా తరగతులు నిర్వహిస్తున్నట్లు తమ కమిషన్ కు విద్యార్థులు,వారి తల్లిదండ్రులు వివిధ ఫిర్యాదులు అంద జేస్తున్నారని చెప్పారు, ఈ తరగతులు నిర్వహణపై రాష్ట్రంలో ఎవరికీ ఎటువంటి మినహాయింపులు ఉండబోవని,ఒంటి పూట బడులు అమలు జరపాల్సిందేనన్నారు,తమ కమిషన్ ఆదేశాలు,ప్రభుత్వ ఉత్తర్వులు పాటించని పాఠశాలల యాజమాన్యాలపై,డేగకళ్ళతో పర్యవేక్షణ జరపడంతో పాటు ఆయా స్కూళ్ల గుర్తింపు రద్దుతో పాటు క్రిమినల్ చర్యలకు వివిధ సిఫారసులు చేయనున్నట్టు తెలిపారు, విద్యార్థులు, వారి తల్లిదండ్రుల apscpcr2018@gmail.com నేరుగా ఫిర్యాదులు అందించాలని సీతారాం తెలిపారు.

# శక్తి మొబైల్ యాప్ సేవలతో మహిళలు, చిన్నారులకు భద్రత

**-బెలుగుప్ప ఎస్సై శివ**

**- జిల్లా ఎస్పీ ఆదేశాలతో బెళుగుప్పలోని ఎస్ఎస్వీఎన్ పాఠశాలలో శక్తి మొబైల్ యాప్ సేవలపై అవగాహన.**



బెళుగుప్ప (ప్రశ్న న్యూస్ ) శక్తి మొబైల్ యాప్ సేవలతో మహిళలు, చిన్నారులు భద్రత పొందవచ్చని బెళుగుప్ప ఎస్సై జి శివ పేర్కొన్నారు. ఎస్పీ జగదీష్ ఆదేశాలతో బెళుగుప్ప మండల కేంద్రంలోని ఎస్ ఎస్ వి ఎన్ పాఠశాల విద్యార్థులకు శక్తి మొబైల్ యాప్ సేవల గురించి అవగాహన చేపట్టారు. అత్యవసర పరిస్థితులలో శక్తి మొబైల్ యాప్ సేవలను వినియోగించుకోవచ్చో క్షుణ్ణంగా వివరించారు. ప్రతి ఒక్కరూ ఉమెన్ సేఫ్టీ యాప్‌ను డౌన్‌లోడ్ చేసి, అత్యవసర సమయంలో తక్షణ సహాయం పొందేలా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

# ప్రతీ ద్విచక్ర వాహన చోదకుడు హెల్మెట్ ధరించి సేఫ్ గా ప్రయాణం చేయండి

**కూడేరు సి.ఐ రాజు**

**జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కూడేరులో హెల్మెట్ ధరింపు ప్రాముఖ్యతపై పోలీసుల అవగాహన వాహనాల తనిఖీ**




కూడేరు (ప్రశ్న న్యూస్)జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు కూడేరు సి.ఐ రాజు ఆధ్వర్యంలో పోలీసులు హెల్మెట్ ధరింపు ప్రాముఖ్యతపై వాహనచోదకులకు అవగాహన చేశారు. కూడేరు- అనంతపురం రహదారిపై వాహనాల తనిఖీ చేపట్టి హెల్మెట్ పై చైతన్యం చేయడంతో పాటు రోడ్డు భద్రత నిబంధనల అమలుపై దృష్టి సారించారు. ఓవర్లోడింగ్, ట్రిబుల్ రైడింగ్, డ్రంకన్ డ్రైవ్ , సెల్ ఫోన్ డ్రైవింగ్, తదితర ఉల్లంఘనలపై చర్యలు తీసుకున్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు అందరూ సహకరించాలని రోడ్డు సేఫ్టీ ప్రతి ఒక్కరు పాటించాలని ఈ సందర్భంగా కోరారు

# బహిరంగ మార్కెట్ లో రూ.వెయ్యి కోట్ల విలువైన ఆస్తిపై శాశ్వత హక్కు కల్పిస్తున్నాం

- నాకు ఎంత ఎక్కువ మెజార్టీ ఇస్తే అంత బలమొస్తుందని ఆనాడే చెప్పా
- కుప్పం కంటే ఒక్క ఓటైనా ఎక్కువ వస్తుందని బాబు కి చెప్పా
- మీకు ఎలాంటి సమస్యలు ఉన్నా పరిష్కరించే బాధ్యత తీసుకుంటాం
- మంగళగిరి ప్రజలను గుండెల్లో పెట్టుకుని పనిచేస్తా
- యర్రబాలెం గ్రామానికి చెందిన 248 కుటుంబాలకు శాశ్వత ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన మంత్రి లోకేష్



మంగళగిరి (ప్రశ్న న్యూస్) బహిరంగ మార్కెట్ లో రూ.వెయ్యి కోట్ల విలువైన ఆస్తిపై పేద ప్రజలకు శాశ్వత హక్కు కల్పిస్తున్నామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మన ఇల్లు-మన లోకేష్ పేదలకు పట్టాభిషేకం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఉదయం మంగళగిరి డాన్ బాస్కో ఉన్నత పాఠశాల పక్కన ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన సభలో యర్రబాలెం గ్రామానికి చెందిన 248 మంది పేద కుటుంబాలకు బట్టలు పెట్టి శాశ్వత ఇళ్ల పట్టాలు అందజేశారు. మొదట బొక్కసం సంధ్య, పూర్ణచంద్రరావు దంపతులకు బట్టలు పెట్టి శాశ్వత ఇంటి పట్టా అందజేశారు. మధ్యాహ్నం నీరుకొండ గ్రామానికి చెందిన 99 కుటుంబాలు, మంగళగిరి రత్నాలచెరువుకు చెందిన 199 మంది కుటుంబాలకు ఇళ్ల పట్టాలు అందజేయనున్నారు.

నేడు మొత్తం 546 కుటుంబాలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ జీవితంలో తీసుకున్న కొన్ని నిర్ణయాలు మనల్నే మార్చివేస్తాయి. 2019 ఎన్నికల్లో నేనొక నిర్ణయం తీసుకున్నా. నాకు పరిచయం లేని నియోజకవర్గంలో పోటీ చేయాలని నిర్ణయం తీసుకున్నా. ఆ నియోజకవర్గం పేరే మంగళగిరి. ఆనాడు అతి తక్కువ సమయం ఉన్నందున నేనేంటో మీకు తెలియదు, మీరేంటో నేను తెలుసుకోలేకపోయా. నేనొచ్చిన 20 రోజులకే ఎన్నికలు ముగిశాయి.

5,300 ఓట్ల తేడాతో ఆనాడు నేను ఓడిపోయా. ఓడిపోయిన రోజు బాధకలిగింది. రెండో రోజు నుంచి ఆ బాధ, ఆవేదన నాలో కసిపెంచింది. కష్టపడి మంగళగిరి ప్రజల మనస్సు గెలుచుకోవాలని ఆనాడు నిర్ణయించుకున్నా. ఏ మెజార్టీతో ఓడిపోయానో దానిపక్కన సున్నా పెట్టుకుని గెలవాలనే లక్ష్యంతో ఓడిపోయిన మరుసటి రోజు నుంచి మీకోసం పనిచేశా అన్నారు.

# ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఘనంగా సన్మానిస్తాం

**- వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ : ఆది శ్రీనివాస్**

**- పాఠశాల వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది**




వేములవాడ,(ప్రశ్న న్యూస్) వేములవాడ పట్టణంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత (బాలికలు)పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన పాఠశాల వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో ఉన్న అంతర్గత సృజనాత్మకతను వెలికి తీయడంలో వార్షికోత్సవం ఎంతగానో దోహదపడతుందని,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల అభివృద్ధికి అనేక అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించడం జరిగిందని, అదేవిధంగా ఈ సంవత్సరం పదవ తరగతిలో 10 జీపీఏ సాధించిన విద్యార్థులకు గత సంవత్సరం తరహాలో హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో ఘనంగా సన్మానిస్తామని హామీ ఇచ్చారు.ఇంకా వేములవాడ నియోజకవర్గం లోని ప్రభుత్వ పాఠశాలలో ఉన్న సమస్యలన్నింటినీ కూలంకుషంగా అధికారులు, ఉపాధ్యాయ సంఘాలతో చర్చించి ఎలాంటి సమస్యలు లేకుండా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కార్యక్రమాలకు సహకరించిన దాతలకు,ఫౌండేషన్ ప్రతినిధులకు వేదికపై ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, పోస్టర్ మేకింగ్ ఆహుతులను ఎంతగానో అలరించాయి.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు భూక్య బన్నాజీ, ఉపాధ్యాయులు కృష్ణ, యాదగిరి, హరికృష్ణ , జయంత్, సత్యనారాయణ, బాలరాజు, మాధవి, రాధిక, అరుంధతి, సరళ, స్వాతి, సరిత, రవీందర్ రావు, బాబు రాజు, సవిత, సీఆర్పీ ఆకుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ముక్కోటి సేవలో అనంతపురం శృంగేరి విరూపాక్ష మఠం పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ విద్యా నృసింహ భారతి స్వామి

వేములవాడ, (ప్రశ్న న్యూస్) వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి ని శుక్రవారం అనంతపురం శృంగేరి విరూపాక్ష మఠం పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ విద్యా నృసింహ భారతి స్వామి వారు స్వామి వారిని ప్రత్యేక పూజలు నిర్వహించి,దర్శించుకున్నారు. దర్శనం అనంతరం పీఠాధిపతికి స్వామివారి కళ్యాణ మండపంలో ఆలయ అర్చకులు పాదపూజ చేసి ఆశీర్వచనం పొందారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ లు బ్రహ్మన్నగారి శ్రీనివాస్,జి అశోక్ కుమార్,పర్యవేక్షకులు శ్రీకాంత్ చార్యులు,తదితర ఆలయ ఉద్యోగులు ఉన్నారు.





# మృతుల కుటుంబాలను పరామర్శించిన చల్మెడ

వేములవాడ,(ప్రశ్న న్యూస్) వేములవాడ నియోజకవర్గం లోని మేడిపల్లి,భీమారం మండలాల్లో వెంకట్రావుపేట గ్రామానికి చెందిన సుంక అంజయ్య మాతృమూర్తి దేవమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను, మాజీ ఎంపీటీసీ సుధవేణి భుమేష్ గౌడ్ సోదరుడు సుధవేణి మల్లేశం గౌడ్ ఇటీవల అనారోగ్యం తో మరణించగా వారి కుటుంబ సభ్యులను, దేశాయిపేట గ్రామ శాఖ అధ్యక్షుడు క్యాతం రఘుపతి రెడ్డి అత్తమ్మ అన్నాడి భూధవ్వ అనారోగ్యం తో మరణించగా, కట్లకుంట గ్రామానికి చెందిన మేదిని చంద్రశేఖర్ తండ్రి మేదిని నర్సయ్య ఇటివల అనారోగ్యం తో మృతి చెందగా మృతుల కుటుంబ సభ్యులను శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గం ఇంఛార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. వారి వెంట మండల అధ్యక్షుడు క్యాతాం సత్తిరెడ్డీ సీనియర్ నాయకులు సురేష్, అజిత్ రావు , నెల్లుట్ల ప్రభాకర్, మకిలి దాసు, భుమేష్ గౌడ్, రవీందర్ రావు, ఆదిరెడ్డి, సురేందర్రావు, లక్ష్మణ్, అహ్మద్, గంగారెడ్డి, కృష్ణ, నరేందర్, గంగాధర్, అజీమ్, జలపతి రెడ్డి, బొడ్డు మల్లయ్య, కడతల వెంకటేష్, బూస రాకేష్, వినోద్, ఎర్ర మహేష్, హరీష్, దీపక్, రాజు, పులి తిరుపతి, సుదవేణి మనోజ్, మల్లారెడ్డి, శేఖర్, రాము, గంగాధర్, సుధావేణి మనోజ్, మహేష్ , లక్ష్మినారాయణ, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.





# ఘనంగా "శ్రీరామ నవమి" వేడుకలు నిర్వహించాలి

**- అలయ ఈఓ : వినోద్ రెడ్డి**



వేములవాడ,(ప్రశ్న న్యూస్) శ్రీ రాజరాజేశ్వరస్వామి దేవస్థానం వేములవాడ రాజన్న ఆలయంలో "శ్రీరామ నవమి" వేడుకలను పురస్కరించుకొని ఈనెల 6 న శ్రీ సీతారాముల దివ్య కళ్యాణోత్సవాలను వైభవోపేతంగా నిర్వహించేందుకు శుక్రవారం ఆలయ చైర్మన్ గెస్ట్ హౌస్ లో ఆలయ



కార్యనిర్వహణాధికారి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ ఉద్యోగులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీరామ నవమి రాజన్న ఆలయంలో శ్రీ సీతారాముల కళ్యాణానికి అశేషంగా భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని, ఆలయ ఉద్యోగులకు సూచించారు. భక్తులకు మంచినీటి సరఫరా, క్యూ లైన్ల ఏర్పాటు, పారిశుద్ధ్య పనులు,తాత్కాలిక మరుగుదొడ్లు,కళ్యాణ వేదిక లాంటి ఏర్పాట్లు పూర్తిచేయాలని, తెలిపారు.సిబ్బందికి కేటాయించిన విధులను విజయవంతంగా నిర్వహించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా తేది: 06-04-2025 ఆదివారము ఉదయం గం.11.55 ని.లనుండి శ్రీ సీతారామచంద్రస్వామి వారి దివ్యకళ్యాణోత్సవం (భక్తోత్సవము),తదుపరి పూర్ణాహుతి,సాయంత్రం రథోత్సవం, జరుగుతుందని, రాత్రి డోలోత్సవం (వసంతోత్సవం) తో కార్యక్రమం ముగుస్తుందని తెలియజేశారు. ఈ సమావేశంలో ఆలయ ఈ ఈ,డి ఈ లు, ఏ ఈ ఓ లు ,పర్యవేక్షకులు, ఎస్పీఎఫ్ ఏ ఎస్ ఐ ,సీనియర్ అసిస్టెంట్ లు పాల్గొన్నారు.

# కిడ్స్ కాన్వెంట్ హై స్కూల్లో ఘనంగా



# "గ్రాడ్యుయేషన్ డే"- వన్ లర్న్ ప్రాజెక్టు షో

వేములవాడ,(ప్రశ్న న్యూస్) వేములవాడ పట్టణంలోని కిడ్స్ కాన్వెంట్ హై స్కూల్ లో శుక్రవారం



ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు, వన్ లర్న్ ప్రాజెక్టు షో నిర్వహించారు. ఈ వేడుకలలో భాగంగా విద్యార్థులకు సర్టిఫికెట్స్ మెడల్స్ ప్రధానం చేశారు.ఈ సందర్భంగా చిన్నారుల ఆటలు పాటలు అందరినీ ఎంతగానో అలరించాయి. వన్ లర్న్ ప్రాజెక్టు లో భాగంగా విద్యార్థులు వివిధ ఎగ్జిబిట్లు ఏర్పాటు చేశారు. ఈ ఎగ్జిబిట్లను విద్యార్థుల తల్లిదండ్రులు సందర్శించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కరస్పాండెంట్ నరాల దేవేందర్,ప్రిన్సిపాల్ ధరక్షన్ వసూపియా ఐఐటి,అబాకస్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, మెడల్స్ బహుకరణ చేశారు. వన్ లర్న్ రీజినల్ మేనేజర్ రత్న జ్యోతి, వన్ లర్న్ కిరణ్ విద్యార్థులకు వివిధ

# శ్రీరామ నవమి వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన వేములవాడ అదనపు ఎస్పీ



వేములవాడ,(ప్రశ్న న్యూస్) ఈనెల 6 న వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామివారి ఆలయంలో నిర్వహించే శ్రీరామ నవమి వేడుకల సందర్భంగా రాజన్నాలయంలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దివ్య కళ్యాణం మహోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉన్నందున వేడుకల ఏర్పాట్లను శుక్రవారం వేములవాడ అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి ఆలయ ఈఓ వినోద్ రెడ్డితో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తొక్కిసలాంటివి జరగకుండా చూడాలని,స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ కు సూచించారు. పటిష్టమైన బారికేడ్లు ఏర్పాటు చేయాలని ఆలయ ఈఓ వినోద్, ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. వీరి వెంట స్థానిక సీఐ వీరప్రసాద్,ఆలయ డి ఈ మహిపాల్ రెడ్డి,ఏఈ రామకృష్ణారావు,ఏఈఓ జి అశోక్ కుమార్ ఉన్నారు.

# ములుగు మండల మహిళ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా గుంటోజు పావని



ములుగు (ప్రశ్న న్యూస్) రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ ములుగు జిల్లా కేంద్రంలో ములుగు మండల మహిళ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా గుంటోజు పావని ని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ములుగు మండలంలో మహిళ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా గుంటోజు పావని ఎన్నికయ్యేందుకు శుభాకాంక్షలు తెలిపారు అలాగే మండల వ్యాప్తంగా మహిళ నాయకులకు అండగా ఉండి సహకరించాలని చెప్పారు పావని మాట్లాడుతూ నన్ను నమ్మి ములుగు మండల మహిళ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా నియమించినందుకు రాష్ట్ర మంత్రి సీతక్క కి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ కి జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు రేగ కల్యాణి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

మండల వ్యాప్తంగా నేను పార్టీ కోసం కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతరం పని చేస్తున్నానని హామీ ఇచ్చారు ఈకార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి భగవాన్ రెడ్డి జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు వంగ రవి యాదవ్ ములుగు మండల పార్టీ అధ్యక్షుడు ఎండీ చాంద్ పాషా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి అహ్మద్ పాషా మహమ్మద్ ములుగు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చింతనిప్పుల భిక్షపతి మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల భరత్ కుమార్ పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి కొగిల రాంబాబు తదితరులు పాల్గొన్నారు

## తాతయ్యగుంట గంగజాతర

# ఏర్పాట్లు చక్కగా చేద్దాం

**తిరుపతి** తాతయ్యగుంట గంగజాతరలో భక్తులకు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో కల్పించాల్సిన వసతులను చక్కగా చేయాలని కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ జాతరలో నగరపాలక సంస్థ చేయాల్సిన ఏర్పాట్లపై శుక్రవారం నగరపాలక కార్యాలయంలో అన్ని విభాగాల అధికారులతో కమిషనర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గంగజాతరకు వచ్చే భక్తులకు త్రాగునీరు అందించాలని, ఆలయ ప్రదేశాల్లో పడ్డ చెత్త ఎప్పటికప్పుడు తొలగించి, బ్లీచింగ్ చల్లి పరిశుభ్రంగా ఉంచాలని హెల్త్ ఆఫీసర్ ను ఆదేశించారు. చెత్త ఎక్కడపడితే అక్కడ వేయనివ్వకుండా చెత్త కుండీలు ఏర్పాటు చేయాలని అన్నారు. ఆలయ పరిసర ప్రాంతాల్లోని మార్గాల్లో వీధి దీపాలు వెలిగేలా చూసుకోవాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. వైద్య ఆరోగ్య శాఖ వారితో సమన్వయం చేసుకుని ప్రథమచికిత్సా కేంద్రాలు ఏర్పాటు చేయాలని అన్నారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా తగు చర్యలు చేపట్టాలని ఫైర్ అధికారులను ఆదేశించారు. వాహనాల పార్కింగ్ తదితరాల ఏర్పాట్లు చేయాలని టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. ఆయా విభాగాల అధికారులు సమన్వయం చేసుకోవాలని జాతరలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, డిసిపి మహాపాత్ర, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, ఏసిపి లు బాలాజి, మూర్తి, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్ర, హార్టికల్చర్ ఆఫీసర్ హరికృష్ణ, డ.ఈ.లు, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ చర్చకు పరిటాల రవికేసు

**హైదరాబాద్ :** పరిటాల రవి హత్య కేసు మరోసారి చర్చనీయాంశమవుతుంది. ఈ కేసులో వైఎస్ఆర్సీపీ అధినేత వైఎస్ జగన్ పాత్ర ఉందని మాజీ మంత్రి పరిటల సునీత ఆరోపించారు. రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 45 మంది టిడిపి నేతలను హత్య చేశారని అన్నారు. హత్య రాజకీయాలకు పెట్టింది పేరు జగన్ పార్టీ అని విమర్శించారు. అనంతపురం ఎమ్మెల్యే పరిటాల సునీత మీడియా సమావేశం నిర్వహించి కీలక వ్యాఖ్యలు చేశారు. పాపంపేటలో 106 సర్వే నెంబర్లో 63 సెంట్లలో సుప్రీంకోర్టు ఆర్డర్తో ఇంటిని తొలగించారని పరిటాల సునీత తెలిపారు. తమ వాళ్ళు కూల్చివేతను అడ్డుకునే ప్రయత్నం చేశారని వివరించారు. మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి మాత్రం దీన్ని రాజకీయం చేస్తున్నారని ఆరోపించారు. కూల్చివేతను తోపు బ్రదర్స్ ఎందుకు ఆపలేక పోతున్నారని ప్రశ్నించారు. తాము రూ.8 కోట్లు తీసుకున్నట్టు ఆరోపిస్తున్నారని తమకు చేయి చాచే దుస్థితి పట్టలేదన్నారు. ప్రతిదీ రాజకీయం చేయడం తోపు బ్రదర్స్కి అలవాటుగా మారిందన్నారు పరిటాల. టీవీ బాంబు గురుంచి మాట్లాడే వారు కారు బాంబు గుర్తుకు రాదా అని ప్రశ్నించారు. మీరు ముగ్గురు జైల్లో ఉండి వచ్చారు కదా అని గుర్తు చేశారు. శుక్రవారం జిల్లాకి వచ్చే జగన్ సూటుకేసు బాంబు గురించి మాట్లాడాలని డిమాండ్ చేశారు. గతాన్ని ఈ ప్రాంతంలోని ప్రజలంతా మర్చిపోయారని తాము మాత్రం దారుణంగా నష్టపోయామన్నారు. కష్టపడి పిల్లల్ని చదివించి పెద్ద చేసుకున్నామన్నరు. ప్రశాంతంగా ఉన్న సమయంలో మళ్లీ ఫ్యాక్షన్కి ఆజ్యం పోసేలా తోపు బ్రదర్స్ ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. తోపు వారి ఉచ్చులో గంగుల, కనుముక్కల కుటుంబాలు పడవని అన్నారు. అధికారంలో లేనప్పుడే కనుముక్కల, గంగుల కుటుంబాలు తోపు కుటుంబానికి గుర్తు వస్తాన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఒక లా... లేనప్పుఫుడు మరోలా వ్యవహరిస్తున్నారని సునీతా మండిపడ్డారు. రెడ్డి సోదరులకి, పరిటాల కుటుంబానికి ముందు నుంచి ఎలాంటి వివాదం లేదన్నారు. వాళ్ళ రాజకీయాలకు వాడుకుంటున్నారని అన్నారు. వాళ్ళ రాజకీయ ఉచ్చులో ఎవరు పడవద్దని సూచించారు.

# తిరుపతి స్విమ్స్ ఇన్స్టిట్యూట్కి జాతీయ ప్రాముఖ్యత హోదా ఇవ్వండి

రాయలసీమ ప్రజలకు ఎనలేని సేవలందిస్తున్న తిరుపతి స్విమ్స్ ఇన్స్టిట్యూట్ ని జాతీయ ప్రాముఖ్యత కలిగిన సంస్థగా పరిగణించాలని, తద్వారా కేంద్ర ప్రభుత్వం నేరుగా నిధులు మంజూరు చేస్తుందని తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి తెలిపారు. అత్యాధునిక వైద్య సదుపాయాల అభివృద్ధికి, నూతన పరిశోధన ప్రయోగశాలలు, వైద్య పరికరాల అభివృద్ధికి నిధులు కేటాయిస్తారని అన్నారు. ఇందుకోసం గతంలో పలు మార్లు కేంద్ర ఆరోగ్య శాఖా మంత్రిని కలిసి ప్రతిపాదనలు అందజేశారు. ఇదిలా ఉండగా శుక్రవారం పార్లమెంటులో ఈ అంశాన్ని లేవనెత్తారు. ఇన్స్టిట్యూట్ ఆఫ్ నేషనల్ ఇంపార్టెన్స్ గా గుర్తింపు పొందడానికి అవసరమైన అర్హత ప్రమాణాలు, గత ఐదు సంవత్సరాలలో ఇలా గుర్తింపు పొందిన ఆరోగ్య సంస్థల జాబితా వివరాలు తెలుపవలసినదిగా కోరారు. తిరుపతి శ్రీ వెంకటేశ్వర ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ నుండి గుర్తింపు కోసం ప్రభుత్వానికి ఏవైనా ప్రతిపాదనలు అందాయా, అలా అందినట్లయితే హోదాను మంజూరు చేయడానికి పరిగణలోకి తీసుకొందా, గుర్తింపును మంజూరు చేయకపోవడానికి గల కారణాలు తెలుపగలరు అని ఎంపీ గురుమూర్తి ప్రశ్నించారు. ఈ ప్రశ్నకు కేంద్ర ఆరోగ్య శాఖ సహాయ మంత్రి ప్రతాప్ రావ్ జాదవ్ సమాదనం ఇచ్చారు. రాజ్యాంగ నిబంధనల ప్రకారం కేంద్ర ప్రభుత్వం పూర్తిగా లేదా పాక్షికంగా నిధులు సమకూర్చే విదంగా శాస్త్రీయ, సాంకేతిక విద్యాసంస్థలను పార్లమెంట్ చట్టం ద్వారా జాతీయ ప్రాముఖ్యత హోధా కలిగిన సంస్థగా ప్రకటించవచ్చుని మంత్రి పేర్కొన్నారు. ఈ విదంగా ఎయిమ్స్, ఐఐటిలు, ఎన్ఐటిలు వంటి మొదలగు సంస్థలు "జాతీయ ప్రాముఖ్యత గల విద్యా సంస్థలు" గా పార్లమెంట్ చట్టం ద్వారా అధికారికంగా గుర్తింపు పొందతాయని తెలిపారు. తిరుపతి స్విమ్స్ ఇన్స్టిట్యూట్ జాతీయ ప్రాముఖ్యత హోదా గుర్తింపు కోసం ప్రతిపాదనలు అందాయని తెలిపారు. ప్రస్తుతం ఈ ప్రతిపాదనలు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ పరిశీలనకు పంపామని తెలియజేశారు. కానీ స్విమ్స్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ చట్టం ద్వారా స్థాపించబడిన సంస్థ అని, ఈ హోదా కోసం పార్లమెంటులో చట్టం చేయవలసి ఉంటుందని పేర్కొన్నారు.

# వచ్చే విద్యా సంవత్సరం నుంచే తల్లికి వందనం



**- 309 విద్యార్థినులకు ఉచితంగా సైకిళ్ల పంపిణీ**

**- రూ. కోటి 38 లక్ష మేర సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ**

**- ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్**

అద్దంకి( ప్రశ్న న్యూస్)వచ్చే విద్య సంవత్సరం నుంచి తల్లికి వందనం పథకాన్ని అమలు చేయనున్నట్లు ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. ఈ పథకం ద్వారా ఎంత మంది చదువుకునే పిల్లలు ఉంటే వారి తల్లులకు ఏడాదికి రూ.15 వేలు చెప్పును ప్రభుత్వం చెల్లించనున్నట్లు పేర్కొన్నారు. ఏపీలో పాఠశాల విద్యను దేశంలో నం. 1 స్థానంలో నిలిపే దిశగా రాష్ట్ర ప్రభుత్వం, విద్య శాఖ మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నట్లు ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్పష్టం చేశారు. బాపట్ల జిల్లా అద్దంకిలోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో శుక్రవారం నాడు 309 మంది విద్యార్థినులకు ఉచితంగా కొత్త సైకిళ్లను మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పంపిణీ చేశారు. చిలకలూరిపేటకు చెందిన ఆసిస్ట్ అనే స్వచ్ఛంద సంస్థ సాయంతో సైకిళ్లను పంపిణీ చేసినట్లు మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ విద్యార్థినులకు ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేయడం ద్వారా వారికి చదువుల వైపు ప్రోత్సాహించినట్లవుతుందని అన్నారు. వివిధ కారణాల వల్ల పాఠశాల విద్యకు దూరమయ్యే బాలికల సంఖ్య కూడా తగ్గే అవకాశం ఉందని తెలిపారు.

## ఆంధ్రప్రదేశ్ కు రూ.940.71 కోట్లు కేటాయింపు

**ఎంపీ పుట్టా మహేష్ కుమార్**



ఢిల్లీ (ప్రశ్న న్యూస్)కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాలకు 2020-21లో కోవిడ్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ ప్యాకేజ్-1 కింద రూ.8473.73 కోట్లు, ఈ.సి.ఆర్.పి-2 ద్వారా రూ.12,740.22 కోట్లు, పీఎం-ఏ.బి.హెచ్.ఐ.ఎం ద్వారా 2022-23 నుంచి 2024-25 వరకు రూ. 4500.64 కోట్లు మంజూరు చేయగా, ఈ మూడు పథకాల ద్వారా ఆంధ్రప్రదేశ్ కు రూ.940.71 కోట్లు కేటాయించినట్లు ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి ప్రతాపరావు జాదవ్ తెలిపారు.గతంలో వచ్చిన మహమ్మారి కారణంగా ఏర్పడిన భారీ ఆర్థిక నష్టాలను తగ్గించడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు, భవిష్యత్తులో వైద్యం, అత్యవసర మౌలిక సదుపాయాల సంసిద్ధత, పరిశోధకులు, నిపుణుల సంఖ్య, గత మూడేళ్లలో ఏపీకి కేటాయించిన నిధుల వివరాలు, ప్రజలకు అవగాహన కల్పించడానికి చేపట్టిన కార్యక్రమాలపై పార్లమెంట్ సమావేశాల సందర్భంగా ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ లోక్ సభలో అడిగిన ప్రశ్నకు ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి ప్రతాపరావు జాదవ్ శుక్రవారం లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వం సామాజిక భద్రత, వృద్ధుల కోసం పింఛన్లు, ఆరోగ్య సదుపాయాల కల్పన, అల్పాదయ వర్గాల వారికి పక్క ఇళ్ల నిర్మాణం, ఆహార భద్రత వంటి చర్యలు తీసుకుందని, దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు మౌలిక సదుపాయాలపై ఖర్చు పెంచిందని, ఫలితంగా 2021-22 నుంచి 2024-25 మధ్య దేశం సగటున 8.2% వృద్ధి సాధించిందని కేంద్ర మంత్రి తెలిపారు.

## ప్రతి రిజర్వాయర్ నిర్దేశిత గడువు లో శుభ్రపరచండి : నగర పాలక కమిషనర్



గుంటూరు (ప్రశ్న న్యూస్ )నగరపాలక సంస్థ పరిధిలోని ప్రతి రిజర్వాయర్ ని నిర్దేశిత గడువు మేరకు శుభ్రం చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఇంజినీరింగ్ అధికారులకు స్పష్టం చేశారు. కమిషనర్ నాజ్ సెంటర్ లోని ఎల్ఎల్ఆర్ రిజర్వాయర్, ఎల్ఆర్ కాలనీ, నల్ల చెరువు, చంద్రమౌళి నగర్, రాజేంద్ర నగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించి, అభివృద్ధి, పారిశుధ్య పనులను పరిశీలించి సంబందిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని ప్రతి రిజర్వాయర్ ని నిర్దేశిత గడువు మేరకు శుభ్రం చేయాలన్నారు. ఎమినిటి కార్యదర్శులు తప్పనిసరిగా త్రాగునీటి సమయంలో క్లోరిన్ శ్యాంపిల్స్ సేకరించాలని, ఎక్కడైనా కలుషిత నీటి సరఫరాని గుర్తిస్తే తక్షణం ఉన్నతాధికారుల దృష్టికి తెచ్చి సమస్య పరిష్కారం చేయాలని ఆదేశించారు. అలాగే పైప్ లైన్ లీకులను ఎప్పటికప్పుడు మరమత్తు చేయించాలని, త్రాగునీటి సరఫరాలో అప్రమత్తంగా ఉండాలన్నారు. పర్యటనలో ఏసిపి రెహ్మాన్, డిఈఈ రమేష్ బాబు, టిపిఎస్ లు, ఏఈలు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## గత ప్రభుత్వంలో పట్టించుకున్న వారు లేరు

**- లోకేష్ హామీ ఇచ్చిన విధంగానే రోడ్లు నిర్మించి, ఇళ్ల పట్టాలు అందించారు**

**- ఆయన, ఆయన కుటుంబం చల్లగా ఉండాలి**

**- మన ఇల్లు-మన లోకేష్ కార్యక్రమంలో ఓ వృద్ధురాలి భావోద్వేగం**

**- నడవలేకపోతున్న వృద్ధురాలి వద్దకు స్వయంగా వెళ్లి ఇంటి పట్టా అందించిన మంత్రి లోకేష్**



మంగళగిరి (ప్రశ్న న్యూస్)మన ఇల్లు-మన లోకేష్ కార్యక్రమంలో మంగళగిరి రత్నాలచెరువుకు చెందిన అడిగొప్పల మల్లీశ్వరి అనే వృద్ధురాలు భావోద్వేగానికి గురయ్యారు. దాదాపు పదేళ్ల నుంచి మంగళగిరి రత్నాలచెరువులో నివాసం ఉంటున్నాం. రహదారి సౌకర్యం, తాగునీరు లేక ఇబ్బందులు పడ్డాం. అద్దె ఇళ్లలో జీవనం సాగించాం. ఎన్నికల సమయంలో రోడ్లు నిర్మిస్తామని, పట్టాలు ఇస్తామని లోకేష్ హామీ ఇచ్చారు. అన్నట్లుగానే రోడ్లు వేశారు, పట్టాలిచ్చారు. ఇబ్బందుల్లో ఉన్న మాలాంటి వారికి అండగా నిలిచిన ఆయన, ఆయన కుటుంబం చల్లగా ఉండాలి. ఇచ్చిన హామీ నిలబెట్టుకున్నందుకు మాకు చాలా సంతోషంగా ఉంది. గత ప్రభుత్వంలో ఇళ్లలోకి నీరు వచ్చినా పట్టించుకున్న వారు లేరు. రత్నాలచెరువులో నివాసం ఉంటున్న వారికి లోకేష్ చేసిన సాయం మరువలేనిదంటూ కన్నీటిపర్యంతమయ్యారు. ఇంటి పట్టా అందుకునేందుకు స్టేజి వద్దకు వచ్చిన వృద్ధురాలు నడవలేకపోవడంతో స్వయంగా మంత్రి లోకేష్ మహిళ వద్దకు వెళ్లి ఇంటి పట్టా అందించారు. కన్నీటిపర్యంతమైన మహిళను ఓదార్చి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

## రాజన్న సేవలో..రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్ చైర్మన్ సభ్యులు



వేములవాడ, (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లాలో పర్యటన నేపథ్యంలో వేములవాడ రాజన్న ను దర్శించుకునేందుకు వచ్చిన తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య,సభ్యులు కుస్రం నీలాదేవి,రాంబాబూ నాయక్ ,కొంకటి లక్ష్మీనారాయణ,జిల్లా శంకర్,రేణికుంట్ల ప్రవీణ్ లకు ఆలయ సంప్రదాయం ప్రకారం ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు.స్వామి వారిని దర్శించుకున్న అనంతరం కళ్యాణ మడపంలో ఆలయ ఈఓ వినోద్ రెడ్డి స్వామివారి శేష వస్త్రం కప్పి,లడ్డూ ప్రసాదం అందజేశారు.వీరి వెంట స్థానిక తహశీల్దార్ విజయ ప్రకాష్ రావు,టౌన్ సీఐ వీరప్రసాద్,ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కమిటీ రాజన్న సిరిసిల్ల జిల్లా సభ్యులు కొట్టెపల్లి సుధాకర్,ఏ ఈ ఓ లు బ్రహ్మన్నగారి శ్రీనివాస్,అశోక్ కుమార్, పర్యవేక్షకులు వరి నరసయ్య, ఆలయ ఇన్స్పెక్టర్ నువ్వూరి నరేందర్,తదితర ఆలయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## దర్శి మార్కెట్ యార్డ్ చైర్మన్ గా దారం నాగవేణి

**డాక్టర్ లక్ష్మీ కి కృతజ్ఞతలు తెలిపిన నాగవేణి**



దర్శి (ప్రశ్న న్యూస్)మార్కెట్ కమిటీ చైర్మన్ గా తెలుగుదేశం పార్టీ యువ నాయకులు కాపు సామాజిక వర్గానికి చెందిన దారం సుబ్బారావు సతీమణి దర్శి మున్సిపల్ టిడిపి మహిళా 19వ వార్డ్ కౌన్సిలర్ గా పనిచేస్తున్న దారం నాగవేణి నీ నియమిస్తూ ప్రభుత్వం జాబితా విడుదల చేసింది. ఈ మేరకు నాగవేణి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , ఐటీ శాఖ నారా లోకేష్ బాబు కు జిల్లా మంత్రులు బాల వీరాంజనేయ స్వామి కి, గొట్టిపాటి రవికుమార్ కి జిల్లా పార్టీ అధ్యక్షులు నూకసాని బాలాజీ కి, దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ కి, సీనియర్ నాయకులు మాజీ శాసనసభ్యులు నారపు శెట్టి పాపారావు కి, దర్శి నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య కి నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షులు ఇతర నాయకులు తన శ్రేయోభిలాషులందరికీ పేరుపేరునా నాగవేణి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ని నాగవేణి కలుసుకొని ప్రత్యేకంగా ఆమెను శాలు తో సత్కరించి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ.దారం నాగవేణి రైతుల అభ్యున్నతికి కృషి చేయాలని కోరారు. ప్రభుత్వ లక్ష్యాలను రైతులకు చేరేందుకు నాగవేణి ముందు ఉండాలన్నారు. అధికారులతో పాలకవర్గంతో సమన్వయంతో రైతుల పక్షాన నిలబడి మన కూటమి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని డాక్టర్ లక్ష్మి ఆకాంక్షించారు.

## శ్రీకాళహస్తిలో అఖిల భారత తపాలా ఉద్యోగుల సంఘాల ప్రెస్ మీట్




శ్రీ కాళహస్తి (ప్రశ్న న్యూస్) అఖిల భారత తపాలా ఉద్యోగుల సంఘం పోస్టుమేన్ ఎం టి ఎస్ ఆంధ్రప్రదేశ్ శాఖ రాష్ట్ర శ్రీకాళహస్తి తిరుపతి డివిజనల్ యూనియన్ల ఆధ్వర్యంలో, అఖిల భారత తపాలా ఉద్యోగుల సంఘం మహాసభలు ఏప్రిల్ 6 నుండి ఏప్రిల్ 8, 2025 వరకు శ్రీకాళహస్తి పట్టణంలోని మహేష్ కళ్యాణ్ సదన్ లో జరగనున్నాయి. ర్యాలీ బహిరంగ సభ ఏప్రిల్ 6వ తేదీ ఆదివారం ఉదయం 9.30 నుండి 10.30 గంటల వరకు. మహేష్ కళ్యాణ్ సదన్ నుండి ప్రారంభించి,ర్యాలీ నిర్వహించబడుతుంది. అనంతరం బహిరంగ సభ మహేష్ కళ్యాణ్ సదన్ లో జరుగుతుంది. ఈ కార్యక్రమానికి 200 మంది డెలిగేట్లు, విజిటర్లు హాజరుకాగా, తిరుపతి, చిత్తూరు డివిజన్ల నుండి గ్రూప్-సి, పోస్టుమేన్, ఎం టి ఎస్ మరియు గ్రామీణ తపాలా ఉద్యోగులు భారీగా పాల్గొంటారు ఈ బహిరంగ సభకు ఎన్ ఎఫ్ పి ఈ నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ పోస్టల్ ఎంప్లాయిస్ కేంద్ర, రాష్ట్ర సంఘాల నాయకులు చీఫ్ పోస్టుమాస్టర్ జనరల్ కె.ప్రకాష్ సీనియర్ సూపరింటెండెంట్ అఫ్ పోస్టాఫీసెస్ నరసప్ప తదితర అధికారులు హాజరు కానున్నారు.డెలిగేట్ సెషన్ సమస్యలపై చర్చ ఏప్రిల్ 7, 8 తేదీలలో డెలిగేట్ సెషన్ నిర్వహించబడుతుంది. ఇందులో పోస్టుమేన్ ఎం.పి.ఎస్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి, తీర్మానాలు ఆమోదించబడతాయి. ఆ తీర్మానాలను సి పి ఎం జి కి సమర్పించడం జరుగుతుంది.ఈ సమావేశంలో రాబోయే రెండు సంవత్సరాలకు కొత్త రాష్ట్ర కార్యవర్గం ఎన్నిక చేయబడుతుంది.పోస్టల్ శాఖ ప్రైవేటీకరణకు కేంద్ర ప్రభుత్వ యత్నాలు ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం తాను అధికారంలోకి వచ్చిన 2014 నుండి కూడా పోస్టల్ శాఖను కార్పోరేటీకరించడానికి అనేక ప్రయత్నాలు చేస్తోంది.

## వేములవాడ రాజన్న ఆలయంలో ప్రత్యేక పూజలు

**- శ్రీరామ నవమి వేడుకల సందర్భంగా...**



వేములవాడ,(ప్రశ్న న్యూస్) దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి సన్నిధానంలో ప్రతీ సంవత్సరం శ్రీ సీతారాముల కళ్యాణం ఘనంగా జరుగుతుంది. శ్రీరామ నవరాత్రి ఉత్సవంలో భాగంగా శుక్రవారం శ్రీ లక్ష్మీ సమేత అనంతపద్మనాభ స్వామివారికి పంచోపనిషద్ ద్వారా మహాభిషేక పూజ, శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి వారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేక పూజ, పుణ్యావచనం అంకురార్పణ యాగశాల ప్రవేశం, మూలమంత్ర హవనం కార్యక్రమాలు నిర్వహించినట్లు అర్చకులు తెలిపారు.

## హాస్పిటల్ లోనే పేరు చివరన ముదిరాజ్ అని నామకరణం చేయాలి

**ఈ ఆచారం ప్రతి ముదిరాజ్ పాటించాలి**

**మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్**



ములుగు (ప్రశ్న న్యూస్) పుట్టిన ప్రతి ముదిరాజ్ బిడ్డకు పేరు చివరన ముదిరాజ్ అని నామకరణం చేయాలని ఈ ఆచారాన్ని ప్రతి ముదిరాజ్ పాటించాలని మెపా ( ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ తెలంగాణ) వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్ అన్నారు ఇటీవల కాలంలో మెపా ములుగు జిల్లా ఉపాధ్యక్షులు భూమా నరేష్ లావణ్య దంపతులకు, ములుగు జిల్లా ప్రభుత్వ హాస్పిటల్ లో పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చారు. ఈ విషయాన్ని మెపా ములుగు జిల్లా అధ్యక్షులు అచ్చునూరి కిషన్ ముదిరాజ్ అధ్యక్షులు బండి రాజు ముదిరాజ్ ల ద్వారా తెలుసుకున్న మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు ములుగు జిల్లా బాధ్యుల ఆధ్వర్యంలో ఈరోజు హాస్పిటల్ లో భూమా నరేష్ లావణ్య ముదిరాజ్ కుటుంబ సభ్యులను పలకరించి బాబు ను ఎత్తుకుని పేరు పెట్టి ఆ పేరు చివరన ముదిరాజ్ అని నామకరణం చేసి పెద్దమ్మ తల్లి ఆశీస్సులు ఉండాలని దీవించి శుభాకాంక్షలు తెలిపారు అనంతరం పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ ఇలా పేరు చివరన ముదిరాజ్ అని నామకరణం చేయడం వలన మన బలం బలగంతో పాటు ఐక్యతకు నాంది అవుతుందని ఈ కార్యక్రమాన్ని ప్రతి ముదిరాజ్ చేపట్టాలని అన్నారు అనంతరం ములుగు జిల్లా అధ్యక్షులు అచ్చునూరి కిషన్ అధ్యక్షులు బండి రాజు ముదిరాజ్ లు సంయుక్తంగా మాట్లాడుతూ ఈ కార్యక్రమం ములుగు జిల్లా నుండే చేపట్టడం శుభ పరిణామం అని,ములుగు జిల్లాలో ముదిరాజ్ ల ఐక్యతకు కృషి చేస్తామని అన్నారు.అనంతరం ములుగు జిల్లా ఉపాధ్యక్షులు భూమ నరేష్ లావణ్య దంపతులు మాట్లాడుతూ శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర, జిల్లా బాధ్యులకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా అధ్యక్షులు అచ్చునూరి కిషన్ ముదిరాజ్, అధ్యక్షులు బండి రాజు ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి కుక్కల నాగరాజు ముదిరాజ్, జిల్లా ఉపాధ్యక్షులు భూమ నరేష్ ముదిరాజ్ వెంకటాపూర్ మండల అధ్యక్షుడు మేకల రమేష్ ముదిరాజ్ పోలుదాసరి రాము, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ ముదిరాజ్, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు దుండి అశోక్ ముదిరాజ్, రాజేందర్, మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యానగర్ రామాలయంలో 3 రోజుల పాటు శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవాలు

**- ఈ ఓ సంగెం సురేందర్**

**- శనివారం రోజున శ్రీ విష్వక్సేన ఆరాధన, ఎదురుకోలు ఉత్సవం తదితర కార్యక్రమాలు**

**-ఆదివారం శ్రీ రామ నవమి రోజున శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం, పురవీధుల గుండా శోభా యాత్ర**

**-సోమవారం రోజున శ్రీ స్వామి వారి పట్టాభిషేక మహోత్సవం**





జగిత్యాల జిల్లా బ్యూరో(ప్రశ్న న్యూస్)జగిత్యాల పట్టణంలోని విద్యానగర్ శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవాలయంలో 3 రోజుల పాటు శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం జరుగుతుందని కార్యనిర్వహణాధికారి సంగెం సురేందర్ తెలిపారు.2025 ఏప్రిల్ 5 వ తేదీ నుంచి 2025 ఏప్రిల్ 7 వ తేదీ వరకు అంగరంగ వైభవంగా నిర్వించేందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నారని కార్యనిర్వహణాధికారి తెలిపారు.2025 ఏప్రిల్ 5 వ తేదీ శనివారం రోజున ఉదయం 10 గం. నుండి శ్రీ విష్వక్సేన ఆరాధన, వాసుదేవ పుణ్యాగవచనం, అఖండ దీపస్థాపన, శ్రీ విష్ణు సహస్ర నామ పారయణం, ఎదురుకోలు ఉత్సవం కార్యక్రమాలు వుంటాయని తెలిపారు.2025 ఏప్రిల్ 6 వ తేదీ ఆదివారం శ్రీ రామ నవమి రోజున శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం మధ్యాహ్నం గం.12.22 ని.లకు జరుగునని తెలిపారు.

మధ్యాహ్నం భక్తులందరూ స్వామి వారి అన్నప్రసాదంలను స్వీకరించాలని కోరారు. రాత్రి 7గం.లకు విద్యానగర్ పురవీధుల గుండా శోభా యాత్ర కలదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ ఓ సంగెం సురేందర్, జగిత్యాల డివిజన్ దేవాదాయ శాఖ పరిశీలకులు ఎం రాజమౌళి,శానిటరీ ఇన్స్పెక్టర్ జి మహేశ్వర్ రెడ్డి, వార్డ్ ఆఫీసర్ బి అంజలి, ప్రధాన అర్చకులు రంజిత్ కుమార్ ఆచార్య, అర్చకులు భాను, అర్చకులు విజయ్, అర్చకులు గోపాల స్వామి, అర్చకులు చంద్రశేఖర్, సిబ్బంది అంజలి, ఆలయ అభివృద్ధికి పాటుపడే మహనీయులు వెంకట్రావ్, కె నరసింగ రావు, కె రమణ రావు, జి ప్రవీణ్ రావు, ఎం మునిందర్, చిరంజీవి, అశోక్ రావు, విఠలయ్య, నారాయణ గౌడ్, శ్రీనివాస్ తదితరలు పాల్గొన్నారు.

# రోడ్లపై సిసి కెమెరాలు పనిచేయడం లేదా.?

- కొన్ని పనిచేయకుండా అలంకారప్రాయంగా మారిన వైనం
- హిట్ అండ్ రన్ కేసులో సీసీ కెమెరాలు ఉండి ఉపయోగం లేదు
- స్థానిక సీసీ కెమెరాల నిర్వహణలో పోలీసులు విఫలం
- ప్రమాదం జరిగితే సీసీ కెమెరాలలే సాక్ష్యం



**హైదరాబాద్( ప్రశ్న న్యూస్)** గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సీసీ కెమెరాలు ఏర్పాటు లో భాగంగా రహదారులపై ప్రతి కాలనీలలో ప్రతి చౌరస్తాలో ముఖ్యమైన ప్రదేశాల దగ్గర సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. కానీ చాలావరకు సీసీ కెమెరాలు ఎక్కడ పనిచేయడం లేదు రహదారులపై అసలు సీసీ కెమెరాలు పనిచేయకపోవడంతో హిట్ అండ్ రన్ ప్రమాదాలు జరిగినప్పుడు గుర్తించకపోవడంతో బాధితులకు న్యాయం జరగడం లేదు. సీసీ కెమెరాల ఏర్పాటు చేసి వాటిని ప్రారంభించకుండా వదిలేయడంతో పెట్టి ఎవరికి ఉపయోగమని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. చాలాచోట్ల నామమాత్రంగా సిసి కెమెరాలు పనిచేస్తున్నాయని చాలాచోట్ల సీసీ కెమెరాలు పనిచేయకపోవడంతో రోడ్లపై ప్రమాదాలు జరిగిన వాహనాలను గుర్తించడం లేదు. యువకులు రాష్ డ్రైవింగ్ చేస్తూ ప్రమాదాలకు గురవుతున్నారని ప్రమాదాలు సంభవించినప్పుడు సీసీ కెమెరాలు సాక్ష్యంగా ఉంటున్నాయి. గ్రేటర్ హైదరాబాదులో చాలా చోట్ల సీసీ కెమెరాలు లేవని కాలనీలలో కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని పోలీసు అధికారులు కాలనీవాసులకు విజ్ఞప్తి చేసిన చాలా ప్రాంతంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోకపోవడంతో దొంగతనాలు జరుగుతున్నాయి. సీసీ కెమెరాల నిర్వహణ తోపాటు కొత్త సీసీ కెమెరాల ఏర్పాటులో ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని హైదరాబాద్ నగరంలో రోజురోజుకు ప్రమాదాలు, దొంగతనాలు, రాష్ డ్రైవింగ్ తో ప్రమాదాలు సంభవిస్తున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా యువకులు రాష్ డ్రైవింగ్ చేస్తూ ప్రమాదాలకు కారణమవుతున్నారు. యువకులు లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపుతున్నారని, గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో సీసీ కెమెరాల ఏర్పాటు చేయాలని, సీసీ కెమెరాల ఏర్పాటులో భాగంగా ప్రజాప్రతినిధులతో కాలనీ వాసులతో సమావేశాలు ఏర్పాటు చేసి రోడ్లపై చౌరస్తానా వద్ద సీసీ కెమెరాలు మెయింటెనెన్స్ చేయాలని దానితోపాటు కొత్త కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా ప్రభుత్వము, పోలీస్ ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# మార్కెట్లో మాయదారి లొల్లి, ఎమ్మెల్యే ఎంట్రీతో గప్ చుప్

- గార్డ్ పై చెయ్యి చేసుకున్నాడని పోలీస్ స్టేషన్లో కమిటీ ఫిర్యాదు - వ్యక్తిగత విషయాన్ని అసోసియేషన్ పై రుద్దడం, రైతుల వద్ద అత్యధిక కమీషన్ వసూళ్లుకి నిరసన ఇదో హై డ్రామా.?
- వ్యవసాయ చట్టానికి తూట్లు పొడిస్తే చర్యలు హాట్ హాట్ ఉంటాయన్న ఛైర్మన్
- చిన్న పెద్ద తేడా లేకుండా ఏకవచనంతో మాట్లాడుతున్న వ్యక్తికి వత్తాసు పలకడం సరికాదు: సోమ
- ఛైర్మన్ కార్యాలయంలో ఛైర్మన్ అసభ్య పదజాలంతో దూషించినందుకు నిరసనగా మార్కెట్లో నల్ల బ్యాచీలతో ర్యాలీ నిర్వహించిన ట్రేడర్స్
- ఎమ్మెల్యే శ్రీ గణేష్ న్ని కలిసిన మార్కెట్ పెద్దలు,ఆయన హామీతో సద్దుమణిగిన గోడలు







**కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్ యార్డులో గత మూడు రోజులుగా అంతర్గత యుద్ధాలు చోటు చేసుకుంటున్నాయి.నాలుగు రోజుల క్రితం సికింద్రాబాద్ వెజిటబుల్ కమిషన్ ఏజెంట్ల అసోసియేషన్ అధ్యక్షుడు సోమ దేవేందర్ రెడ్డి రోజు వారిగా తన వాహనాన్ని మార్కెట్ కార్యాలయం ముందు పార్కింగ్ చేసేవారు. ఈ నేపథ్యంలో అక్కడే విధులు నిర్వహిస్తున్న వ్యక్తి వాహనాన్ని ఇక్కడ పార్కింగ్ చేయడం నిషేధం అంటూ తెలియజేశారు.ఈ క్రమంలో సంబంధింత కమీషన్ దారుడు నేను గత కొంత కాలంగా ఇక్కడే నా కార్ పార్క్ చేస్తున్నాను ఎప్పుడూ లేని ఇబ్బంది కొత్తగా ఇప్పుడు వచ్చిందేంటి అంటూ అడుగుతున్న సమయంలో,సెక్యూరిటీ గార్డు సెక్రటరీ, ఛైర్మన్ ఆదేశాలు మేరకు వాహనాలు పార్కింగ్ చేయనీయడం లేదని సమాధానం ఇవ్వడంతో, ఇరువురి మధ్య గొడవ చోటు చేసుకుంది.తదనంతరం కమీషన్ ఏజెంట్లు అందరూ కలిసి ఉన్నత శ్రేణి గ్రేడ్ వన్ అధికారి వెంకన్న నీ కలిసి జరిగిన గొడవ పై పూర్తి వివరాలు అధికారుల దృష్టిలో పెట్టామని సోమ దేవేందర్ రెడ్డి తెలిపారు.రెండు రోజుల క్రితం ఛైర్మన్ న్నీ కలిసి ఐదు రోజుల క్రితం చోటు చేసుకున్న సంఘటన పై చర్చిస్తున్న సమయంలో ఒక్కసారిగా ఛైర్మన్, అసోసియేషన్ అధ్యక్షుడు ఇద్దరి మధ్య మాటలు చినికి చినికి గాలి వానగా మారింది.ఈ సందర్భంలో మొన్న ఒకరిపై మరొకరు ఆరోపణలు చేసుకుంటూ తిరుమల గిరి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదులకు దారి తీస్తుంది.

ఛైర్మన్ ఆనంద్ బాబు వివరణ: డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్ లో "174"దుకాణాలు వ్యవసాయ చట్టానికి వ్యతిరేకంగా లావాదేవీలు నిర్వహిస్తే చర్యలు కఠినంగా అమలు అవుతాయని బోయిన్ పల్లి మార్కెట్ ఛైర్మన్ రాగిరి ఆనంద్ బాబు విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు.అలాగే రైతులు పంపిన సరుకుపై చట్ట ప్రకారం "4"శాతం కమీషన్ తీసుకోవాలి, అలాని "10"శాతం కమీషన్ వసూళ్లు చేస్తే, మార్కెటింగ్ శాఖ జారీ చేసిన లైసెన్స్ లకే ఎసరు పెట్టాల్సిన పరిస్థితి తెచ్చుకోకండి అంటూ హెచ్చరించారు ఛైర్మన్.మరోముఖ్యమైన విషయం ఏమిటంటే సికింద్రాబాద్ వెజిటబుల్ కమిషన్ ఏజెంట్ల అసోసియేషన్ అధ్యక్షుడు సోమ దేవేందర్ రెడ్డి తన వ్యక్తిగత విషయాన్ని మార్కెట్లో ఉన్న అందరినీ భాగస్వామ్యులు చేయడం సరికాదన్నారు.ఈ గొడవ విషయంలో మిగితా ట్రేడర్ల వాస్తవాలు తెలుసుకుంటే మంచిదన్నారు.అదిగాక లైసెన్స్ లు పొందిన వ్యక్తులు మార్కెట్లో లావాదేవీలు నిర్వహించకుండా,పార్టనర్ షిప్ సాకుతో బయట వ్యక్తులు వ్యాపారం చేస్తున్న విషయం, అలాగే ఒక్కరూ కాదు ఇద్దరు ముగ్గురు వ్యక్తులకు కిరాయి ఇస్తూ వారి పబ్బం గడుపుతున్నారు.అలాంటి వారిని కూడా గమనించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఛైర్మన్ రాగిరి ఆనంద్ బాబు మరోసారి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ దేవేందర్, మార్కెట్ సెక్రటరీ ఎం వేంకన్న, కమిటీ సభ్యులు శరత్,నల్లోల రాజేందర్, అస్లాం తదితరులు పాల్గొన్నారు.అధ్యక్షుడు సోమ వివరణ: సికింద్రాబాద్ వెజిటబుల్ కమిషన్ ఏజెంట్ల అసోసియేషన్ అధ్యక్షుడు సోమ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ తన తండ్రి సోమ గోవింద్ రెడ్డి ఐదు దశాబ్దాలు మోండా మార్కెట్లో వ్యాపారం చేశారు.ఆయన తదనంతరం నాలుగున్నర దశాబ్దాల నుంచి అటూ మోండా,ఇటు బోయిన్ పల్లి మార్కెట్ లో వ్యాపార లావాదేవీలు నిర్వహిస్తున్నట్లు ఆయన గుర్తు చేశారు.ఈ నేపథ్యంలో ఎంతో మంది అధికారులు,కమిటీ పెద్దలను చూసిన దాఖలాలు నా అనుభవంలో ఉందన్నారు.మునుపెన్నడూ లేనివిధంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఈ కమిటీ ప్రవర్తించే తీరు విధానం సరైన పద్ధతి కాదన్నారు సోమ.బోయిన్ పల్లి ఏఎంసీకి సగటున వార్షిక ఆదాయం సుమారు తొమ్మిది కోట్లు రూపాయలు సమకూర్చుతున్న మాకా ఈ పరిస్థితి నెలకొంది అంటూ ఆవేదన వ్యక్తంచేశారు.ఒకవేళ వ్యవసాయ చట్టప్రకారం కాకుండా కమీషన్ దార్లు వ్యాపారం చేస్తే చర్యలు తీసుకోండి కాదన్నవారు ఎవరు.? అంతేగానీ వ్యక్తిగత కక్షసాధింపులకు తెర లేపడం సరైన విధానం కాదు. మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే అప్పటి ప్రభుత్వం కమీషన్ ఏజెంట్లకు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్ లో అందరికి (175) "ఓనర్ షిప్"అధికారం కట్టబెట్టిన విషయం నిజం కాదా అని ఆయన ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ వెజిటబుల్ కమిషన్ ఏజెంట్ల అసోసియేషన్ కార్యదర్శి చంద్రారెడ్డి ఉపాధ్యక్షుడు మిర్యాల శ్రీనివాస్, శ్రీకాంత్ రెడ్డి, ట్రెజరీ పికే కృష్ణ, ఎన్ఎంసి శ్రీనివాస్,ఎంఆర్టీ రాజు, అంజి,అయిలీ,శేఖర్, వేణు గోపాల్ రెడ్డి ,డిసి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.ఎమ్మెల్యే శ్రీ గణేష్ వివరణ: సికింద్రాబాద్ వెజిటబుల్ కమిషన్ ఏజెంట్ల అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే శ్రీ గణేష్ ని కలిసి మార్కెట్లో జరుగుతున్న సమస్యలు వారి దృష్టికి తీసుకువచ్చారు. అలాగే ఎమ్మెల్యే శ్రీ గణేష్ మాట్లాడుతూ సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలో ఎలాంటి తగాదాలకు వేదిక కావదన్నారు ఎమ్మెల్యే.ఏమైనా ఉంటే సామరస్యంగా చర్చించి పరిష్కారించుకోవాలన్నారు.బోయిన్ పల్లి మార్కెట్ కమిటీ, అసోసియేషన్ నాకు రెండు నేత్రాలన్నారు. కేసులు, గోసలు లేకుండా ఎవ్వరి పని వారు చేసుకోండి అంటూ పిలుపునిచ్చారు ఎమ్మెల్యే శ్రీ గణేష్.

# నష్టపోయిన వారికి పరిహారం చెల్లించండి: కార్పొరేటర్ శ్రవణ్

- టౌన్ ప్లానింగ్ కార్యాలయం లో నేలపైన పడుకున్న శ్రవణ్
- బడా బాబులకు కోమ్ముకాయడం కాదు పేదల సమస్యలు తీర్చండి
- జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ అధికారుల నిర్లక్ష్యంపై నిరసన



మల్కాజిగిరి (ప్రశ్న న్యూస్) మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ తన డివిషన్లోని బాల సరస్వతి నగర్ లో జరుగుతున్నటువంటి నాలా పనులలో వచ్చినటువంటి ప్రైవేట్ భూముల ఆక్సిజన్ కి సంబంధించిన పరిహారాన్ని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ చీఫ్ సిటీ ప్లానర్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమంతో పడుకున్నారు. గత సంవత్సర కాలంగా నాలా పనులలో భూమి కోల్పోయిన వారికి పరిహారాన్ని చెల్లించడంలో జిహెచ్ఎంసి తాత్సరం చెయ్యడాన్ని తీవ్రంగా ఖండించారు. టౌన్ ప్లానింగ్ వారు కేవలం బడా బిల్డర్ల దగ్గర డబ్బులు దండుకోవడానికి తప్ప పేద ప్రజలకు మేలు చేసేటువంటి ఏ పనులు చేయట్లేదని, ప్రభుత్వం చెప్పట్టిన పనులు పైన ఎటువంటి శ్రద్ధ పెట్టట్లేదని కార్పరేటర్ పేర్కొన్నారు.చెరువుల కబ్జాలు జరుగున్నా దృతారాష్ట్రుడి లాగా టౌన్ ప్లానింగ్ వ్యవహారం

## హైదరాబాద్, రంగారెడ్డి పార్టీ నేతలతో
# కేసీఆర్ భేటీ



**ఎర్రవెల్లి,(ప్రశ్న న్యూస్)** శుక్రవారం ఎర్రవెల్లి నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, మల్లా రెడ్డి, ఎమ్మెల్సీలు షంభీపూర్ రాజు, నవీన్ రావు, వాణి దేవి, దాసోజు శ్రవణ్, ఎమ్మెల్యేలు కె.పి. వివేకానంద, మాధవరం కృష్ణారావు, పద్మ రావు గౌడ్, మాగంటి గోపీనాథ్, బండారి లక్ష్మా రెడ్డి, దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, ముఠా గోపాల్, మర్రి రాజశేఖర్ రెడ్డి, కాలేరు వెంకటేష్ మాజీ ఎమ్మెల్యేలు కొప్పుల మహేష్ రెడ్డి, డా. మెతుకు ఆనంద్, పైలట్ రోహిత్ రెడ్డి, మంచిరెడ్డి కిషన్ రెడ్డి మరియు బీఆర్ఎస్ నాయకులు కార్తీక్ రెడ్డి, మన్నె గోవర్ధన్ రెడ్డి, ముఠా జయసింహ, మాజీ ఛైర్మన్ మన్నె క్రిశాంక్, మాజీ ఛైర్మన్ గజ్జెల నగేష్, కుమారి నివేదిత సాయన్న, పంజుగుల శ్రీశైల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి పాలన
# ఫెయిల్ ఐపోయింది

- మూగ జీవాలు కూడా రేవంత్ రెడ్డి ని క్షమించవు
- ఎమ్మెల్యే హరీష్ రావు



**సిద్దిపేట (ప్రశ్న న్యూస్)** హైడ్రా తో పేరుతొ విధ్వంసం చేసి పేద ప్రజల జీవితాలు నాశనం చేసిండు వాన కాలం రైతు బంధు ఎగొట్టిండు. రుణ మాఫీ సగం చేసి అగం చేసిండు రేవంత్ రెడ్డి తిట్టని ఊరు లేదు, కనివిని ఎరగని రీతిలో గులాబీ జెండా రజతోత్సవ బహిరంగ సభ గులాబీ జెండా పుట్టిందే సిద్దిపేట లో, పల్లె పల్లె నా గులాబీ జెండా పండుగ గులాబీ కంచు కోటలో 25 ఏళ్ల వైభవం వెల్లి విరియాలి. వెయ్యి మందితో విద్యార్థి, యువత పాదయాత్ర, 100 ట్రాక్టర్స్ తో ర్యాలీ తో వరంగల్ సభ కు 20 వేల మంది తో వరంగల్ కి తరలాలి. పార్టీ ఆవిర్భావ నాటి జ్ఞాపకాలు నెమరువేసుకున్న హరీష్ రావు. సిద్దిపేట నుండి పెద్ద ఎత్తున వరంగల్ సభ తరలి సిద్దిపేట కీర్తి చాటాలి సిద్దిపేట లో పార్టీ ఆవిర్భావ రజతోత్సవ బహిరంగ సభ సన్నాహక కార్యక్రమ సమావేశం లో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు సిద్దిపేటకు 25 ఏళ్ల కీర్తి ఉందని గులాబీ జెండా పుట్టిన గడ్డ సిద్దిపేట అని రేవంత్ రెడ్డి పాలన పై పసి పిల్ల నుండి పండు ముసలి దాక చివరికి మూగ జీవాలు కూడ క్షమించని పరిస్థితి లో పాలన ఉందని పాలన పెయిల్ అయిందని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. సిద్దిపేట క్యాంప్ కార్యాలయం లో ఈ నెల 27 న వరంగల్ లో జరిగే పార్టీ ఆవిర్భావ రజతోత్సవ బహిరంగ సభ సందర్బంగా నియోజకవర్గ ముఖ్య నాయకుల తో సభ సన్నాహక సమావేశం నిర్వహించారు. సిద్దిపేట కు 25 ఏళ్ల గులాబీ జెండా కీర్తి ఉందని పార్టీ పెట్టి లక్ష్యం సాదించి అలక్ష్యం తో అద్భుతమైన అభివృద్ధి సాధించి దేశానికి ఆదర్శం గా నిల్పిన పార్టీ బిఆర్ ఎస్ పార్టీ బిఆర్ ఎస్ జెండా నాడు 2001 లో సిద్దిపేట కొనాయ్ పల్లి వెంకటేశ్వర స్వామి ఆశీర్వాదం. సిద్దిపేట ప్రజల ఆశీస్సులు తీసుకోని గులాబీ జెండా ఎగరేసిండు కెసిఆర్ అన్నారు. సిద్దిపేట కు అంత కీర్తి ఉందని చెప్పారు సిద్దిపేట వాళ్ళు లేని బహిరంగ సభ లేదు ఎక్కడ సభ అయినా ఎక్కడ ఎన్నికలు అయిన ఆదిలాబాద్ నుండి అలంపూర్ వరకు సిద్దిపేట నాయకులు పని చేసినారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమం లో నియోజకవర్గం ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# జడ్జిలు తమ ఆస్తులు బహిరంగంగా వెల్లడించాలి - సుప్రీంకోర్టు

**హైదరాబాద్(ప్రశ్న న్యూస్)** న్యాయమూర్తుల ఆస్తులకు సంబంధించిన సర్వోన్నత న్యాయస్థానం కీలక చర్యలు చేపట్టింది. జడ్జీలు తమ ఆస్తులను బహిర్గతం చేయాలని స్పష్టం చేసింది. ఈ మేరకు ఏప్రిల్ 1న జరిగిన ఫుల్ కోర్టు సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. ఇటీవల న్యాయమూర్తి యశ్వంత్ వర్మ నివాసంలో నోట్ల కట్టల వివాదం నేపథ్యంలో తాజా పరిణామాలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.






Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee